




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 195, పేజీలు - 08

శనివారం, డిసెంబర్ 27, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD








## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### - ప్రభాకర్ రావు విడుదల



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రెండు వారాల పాటు కస్టడీలో విచారించిన అనంతరం, గడువు ముగియడంతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయనను విడిచిపెట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈనెల 12న సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్ రావును అధికారులు తమ

2లో..

## కాంగ్రెస్‌లో తిరుగులేని లీడర్‌గా

# రేవంత్ రెడ్డి

### ధిక్కరించేవారు లేరు.. ప్రశ్నించే వారు అసలే లేరు!



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆయనకు పోటీగా కాంగ్రెస్ లో మరొక నేత కనిపించడం లేదు. ఆ ప్రయత్నంలోనూ ఎవరూ లేరు. అందుకే తరచూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదేళ్ల పాటు ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా వ్యవహరిస్తున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏ నియామకం జరిగినప్పటికీ అందుకు రేవంత్ రెడ్డి అంగీకరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ కు, ప్రభుత్వానికి అంతా తానే అయి వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం.

#### రేవంత్ నిర్ణయాలను..

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో కనిపించేవి. కానీ తర్వాత రోశయ్య, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హయాంలోనూ గ్రూపులు బాహాటంగా బయటపడేవి. కానీ మళ్లీ 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో కనిపిస్తున్నాయన్నది వాస్తవం. కాంగ్రెస్ లో సీనియర్ నేతల నుంచి మంత్రుల వరకూ ఎవరూ రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ధిక్కరించే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డి కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని బలంగా నమ్ముతుంది. అదే సమయంలో నాయకత్వం మరొకరికి చేతుల్లోకి బదిలీ చేసే ఆలోచన కూడా వారిలో కనిపించకపోవడం విశేషం. ఎందుకంటే సాఫీగా సాగుతున్న ప్రభుత్వంలో వేలు పెట్టడం

2లో..

## బంగ్లాలో హిందువుల హత్యలపై

# ఫస్ట్ రియాక్షన్

### - కేంద్రం తీవ్ర హెచ్చరిక



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బంగ్లాదేశ్ లో నెలకొన్న రాజకీయ అస్థిరతను ఆసరాగా చేసుకుని అక్కడి మైనార్టీ హిందువులపై ఆకతాయిలు మూకదాడులకు పాల్పడుతున్నారు. ఈ దాడుల్లో ఇప్పటివరకూ ఇద్దరు హిందువులు ప్రాణాలు కోల్పోయారు. ముందు దీపు చంద్ర అనే బట్టల వ్యాపారిని చింపేసిన అల్లరి మూకలు, తాజాగా అమృత్ మండల్ అనే మరో వ్యక్తి ప్రాణాలు తీసారు. అయినా కేంద్రం దీనిపై స్పందించకపోవడంపై విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ స్పందించింది. బంగ్లాదేశ్ లో హిందువులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో భారత్ లోనూ ఆ దేశ రాయబార కార్యాలయం ఎదుట హిందూ సంస్థలు తాజాగా తీవ్ర స్థాయిలో నిరసనలకు దిగాయి. దీంతో కేంద్రం బంగ్లాదేశ్ హత్యలపై స్పందించింది. బంగ్లాలో చోటు చేసుకుంటున్న హిందువుల హత్యలు ఆందోళన కలిగిస్తున్నట్లు విదేశాంగ ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ తెలిపారు. వీటిని తేలిగ్గా తీసుకోబోమని ఆయన తెలిపారు. దోషుల్ని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.సరిహద్దు వెంబడి జరుగుతున్న

2లో..

# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

### - సీఎం చంద్రబాబు స్ట్రిక్ట్ వార్నింగ్

- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- తిరుమల పవిత్రతను కాపాడాలని పోలీసులకు దిశానిర్దేశం
- టెక్నాలజీతో నేరాలను అదుపు చేయాలని పిలుపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కొందరు రాజకీయ ముసుగులో ఉండే రాజకీయం రౌడీయిజం చేస్తామంటే కుదరదని, అలాంటివారిని రాష్ట్ర బహిష్కరణ చేసామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు

#### పోలీసులు టెక్నాలజీ వాడాలన్న సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని, వారెన్ని డ్రామాలు

2లో..

## అభివృద్ధి వదిలేసి బూతులు తిట్టుకుంటున్నారు

### - ప్రజలు పాలన కోరుకుంటే గలీజ్ రాజకీయాలు చేస్తున్నారన్న బండి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా పక్కదారి పట్టిందని, అధికార, ప్రతిపక్ష పార్టీలు కేవలం బూతులు తిట్టుకోవడానికే పరిమితమయ్యాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, జవాబుదారీతనం అనేవే లేకుండా పోయాయని, కేవలం వ్యక్తిగత దూషణలు తప్ప మరేమీ లేవని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అసభ్య పదజాలంతో పరస్పరం దూషించుకుంటున్నారు. పాలనలో చూపించడానికి ఏమీ లేనప్పుడే నాయకులు ఇలాంటి వ్యక్తిగత విమర్శలకు దిగుతారు. భాష గురించి నీతులు చెప్పే

2లో..

## అసెంబ్లీలోనే

# చూసుకుందాం

### - డిసెంబర్ 29న అసెంబ్లీకి కేసీఆర్

- అసెంబ్లీ సమావేశాల అనంతరం బీఆర్ఎస్ బహిరంగ సభలు
- ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావేశం
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల తదుపరి కార్యాచరణపై మంతనాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి మొదలైంది. భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సుదీర్ఘ విరామం తర్వాత పూర్తిస్థాయి రాజకీయ పోరాటానికి సిద్ధమయ్యారు. ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో తాను అసెంబ్లీకి హాజరవ్వనున్నట్లు పార్టీ శ్రేణులతో చెప్పినట్లు తెలుస్తోంది.
డిసెంబర్ 29 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకానున్నారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రతిపక్ష నేతగా సభలో ఆయన అడుగుపెడితే అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నదీ జలాల వాటాలో కేంద్రం వివక్షను, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగట్టాలని కేసీఆర్ నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర పొడవునా తెలంగాణకు

2లో..

## కొత్త సంవత్సరం వేళ 'జీరో డ్రగ్స్' లక్ష్యం

- నిబంధనలు ఉల్లంఘిస్తే పబ్ లు, హోటళ్ల లైసెన్సులు రద్దు
- డ్రగ్స్ కేసుల్లోని నిందితులపై నిఘా ఉంచినట్లు తెలిపిన సజ్జనార్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు రాత్రి 1 గంటకు కచ్చితంగా మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాటి లైసెన్సులు రద్దు చేస్తామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. నగరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన హెచ్-న్యూ,

2లో..

## అవతార్ సినిమా కంటే రామాయణం,

# మహాభారతం గొప్పవి

- భారత్ త్వరలోనే సూపర్ పవర్ అవుతుందన్న చంద్రబాబు
- స్పైడర్ మ్యాన్ కన్నా హనుమంతుడే బలవంతుడని పిల్లలకు చెప్పాలని సూచన
- దేశ సంస్కృతి పరిరక్షణకు మోహన్ భగవత్ కృషి అభినందనీయమని కితాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) స్పైడర్ మ్యాన్, ఐరన్ మ్యాన్ వంటి కాల్పనిక పాత్రల కన్నా హనుమంతుడు, అర్జునుడు వంటి మన పురాణ పురుషులే గొప్పవారని పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం, రామాయణం చాలా గొప్పవని పిల్లలకు చెప్పాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని, సూపర్ పవర్‌గా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తిరుపతిలో శుక్రవారం జరిగిన 'భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్' ప్రారంభ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

2లో..

## బాల పురస్కారం అందుకున్న క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు ప్రదానం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అరుదైన గౌరవాన్ని అందుకున్నాడు. క్రీడల విభాగంలో అతడు కనబరిచిన అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' వరించింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వైభవ్ ఈ పురస్కారాన్ని స్వీకరించాడు. ఈ పురస్కార ప్రదానోత్సవం కారణంగా, వైభవ్ ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి

2లో..

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు

# చీఫ్ జస్టిస్ ఆందోళన

### - దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్న సీజేఐ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై వివిధ సంస్థలు, రాజకీయ నాయకులతో పాటు సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పందించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సంబంధిత సంస్థలు దీనికి పరిష్కారం కనుగొంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ రాజధానిని పీడిస్తున్న ఈ సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగించే విధానాల కంటే దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోవాలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ సూర్యకాంత్

2లో..



## మా అయ్య తెలంగాణ తెచ్చిన

# మొనగాడు

- కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయన్న కేటీఆర్
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగిపోతుందని ఎద్దేవా
- సంచులు మోసి పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యారంటూ విమర్శ
- మహిళలకు రూ.2500, తులం బంగారం హామీలు ఏమయ్యాయి? అంటూ నిలదీత
- కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతామన్న కేటీఆర్

2లో..

# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### వైకుంఠ ఏకాదశికి పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి

కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకొని ఉన్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

### రౌడీయిజంపై మండిపడిన సీఎం చంద్రబాబు

తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో రౌడీయిజంపైన మండిపడిన చంద్రబాబు రౌడీయిజం చేసేవారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రత దెబ్బ తీశారు

గత ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని చంద్రబాబు విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారు అన్నారు. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలి

ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని సీఎం స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు.

### రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

ఇక ఇదే సమయంలో తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను సీఎం చంద్రబాబు కొనియాడారు.

## ఇస్లామిక్ స్టేట్ లక్ష్యాలపై సిరియా దాడులు

ఇస్లామిక్ స్టేట్ సీనియర్ నాయకుడు మహ్మద్ షాహదాను హతమార్చినట్టు సిరియా అధికారులు గురువారం తెలిపారు. డమాస్కస్‌కు సమీపంలో మరో ఐఎస్ నేతను అరెస్టు చేసిన గంటల వ్యవధిలోనే ఈ హత్య జరిగింది. అమెరికా నేతృత్వంలో అంతర్జాతీయ సంకీర్ణ బలగాలతో కలిసి పనిచేస్తున్న సిరియా సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ బలగాలు కచ్చితమైన లక్ష్యంతో ఈ ఆపరేషన్‌ను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. బుధవారం మరో ఐఎస్ నేత ఒమర్ తబియాను ఆయన అనుచరులు పలువురిని అరెస్టు చేశామని చెప్పారు. డిసెంబరు 13న జరిగిన దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు, అమెరికా పౌరుడు ఒకరు మరణించారు. ఈ దాడికి సిరియాలోని పల్మీరాలో గల ఐఎస్ గన్‌మేన్ కారణమని అమెరికా ఆరోపించింది. ఇందుకు ప్రతిగా అమెరికా బలగాలు సిరియాలోని ఐఎస్ లక్ష్యాలపై దాడులు జరిపాయి. ఆ దాడుల్లో జిహాదిస్ట్ గ్రూపునకు చెందిన ఐదుగురు మరణించారు. సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షారా నవంబరులో వాషింగ్టన్‌లో పర్యటించినపుడు ఐఎస్‌కు వ్యతిరేకంగా అమెరికా నేతృత్వంలోని సంకీర్ణంలో సిరియా అధికారికంగా చేరింది.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై

# జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు

రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కీలక వ్యాఖ్యలు చేశారు.సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఈ పోరాటంతో ఉక్రెయిన్ తీవ్రంగా అలసిపోయిందని, శాంతి కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "అందరిదీ ఒకే కోరిక.. అతను అంతమైపోవాలి" అంటూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరణాన్ని ఉద్దేశించి జెలెన్‌స్కీ పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగియాలంటే ఆధిపత్య ధోరణి వీడాలని ఆయన స్పష్టం చేశారు.యుద్ధం ముగిసి శాంతి నెలకొనాలంటే రష్యా తన బలగాలను వెనక్కి తీసుకోవాలని జెలెన్‌స్కీ డిమాండ్ చేశారు. రష్యా గనుక వెనక్కి తగ్గినట్లయితే, తూర్పు ఉక్రెయిన్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని కూడా వెనక్కి తీసుకుంటామని ఆయన ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. రష్యా దురాక్రమణను ఆపితేనే ఉక్రెయిన్ కూడా తన రక్షణ చర్యలను సమీక్షించుకుంటుందని ఆయన పేర్కొన్నారు. దాడులు ఆగిపోయి, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు తగ్గడం ద్వారానే శాంతి చర్చలకు మార్గం సుగమం అవుతుందని జెలెన్‌స్కీ బలంగా విశ్వసిస్తున్నారు. వివాదాస్పదంగా ఉన్న తూర్పు ఉక్రెయిన్ ప్రాంతం భవిష్యత్తుపై జెలెన్‌స్కీ ఒక అంతర్జాతీయ పరిష్కారాన్ని సూచించారు. ఆ ప్రాంతం పూర్తిగా అంతర్జాతీయ దళాల పర్యవేక్షణలో ఉండాలని, అప్పుడే అక్కడ భద్రత మరియు పారదర్శకత సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క దేశం పక్షపాతంతో కాకుండా, తటస్థంగా ఉండే అంతర్జాతీయ బలగాలు అక్కడ శాంతిని కాపాడాలని కోరారు. తద్వారా స్థానిక ప్రజలు యుద్ధ భయం లేకుండా తమ సాధారణ జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

ఏదైనా శాంతి ఒప్పందం (పీస్ డీల్) కుదిరితే, దానిపై తుది నిర్ణయం తీసుకునే ముందు దేశ ప్రజల అభిప్రాయాన్ని తప్పకుండా సేకరిస్తామని జెలెన్‌స్కీ హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం అత్యవసరమని ఆయన భావిస్తున్నారు. ప్రజల అంగీకారం లేకుండా ఎలాంటి ఏకపక్ష ఒప్పందాలపై సంతకాలు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. యుద్ధం వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చుతూ గౌరవప్రదమైన రీతిలో శాంతిని సాధించడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## కెనడాలోని టొరంటోలో కాల్పులు..

## మరో భారతీయ విద్యార్థి హత్య

కెనడాలోని టొరంటోలో భారతీయులపై వరుస ఘటనలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. భారతీయ యువతి హిమాన్షి ఖురానా హత్య ఘటన మరవకముందే టొరంటోలో మరో విషాదం నెలకొంది. 20 ఏండ్ల శివాంక్ అవస్థిని దుండగుడు కాల్చి చంపడం కలకలం రేపింది. శివాంక్ స్కార్‌బొరొగ్ యూనివర్సిటీలో లైఫ్ సైన్సెస్ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్నాడు.

స్థానిక హైల్యాండ్ క్రీక్ టెయిల్ వద్ద డిసెంబర్ 23వ తేదీన ఓ దుండగుడు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శివాంక్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కాల్పుల విషయం తెలుసుకుని తాము అక్కడికి వెళ్లేసరికి దుండగుడు పారిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. శివాంక్ హత్య నేపథ్యంలో యూనివర్సిటీ కాలేజీ క్యాంపస్‌ను కాసేపు మూసివేశారు. ఈ ఘటనతో ఈ ఏడాది కెనడాలో హత్యల సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు. శివాంక్ హత్యపై కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. టొరంటో స్కార్‌బొరొగ్ క్యాంపస్ సమీపంలో జరిగిన కాల్పుల్లో భారత విద్యార్థి శివాంక్ మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొంది. ఈ కష్టకాలంలో మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చింది.

## ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ కె. నందిని..

### తుప్పూరు నుంచి మంగళయాన్ వరకు అద్భుత ప్రస్థానం!

కర్నాటక: కర్ణాటక రాష్ట్రంలోని తుప్పూరు గ్రామానికి చెందిన డాక్టర్ కె. నందిని, గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి అంతరిక్ష పరిశోధన రంగంలో అగ్రగామిగా నిలిచారు. విద్యాభ్యాసంలో మొదటి నుండి ఎంతో ప్రతిభ కనబరిచిన ఆమె, పీహెచ్‌డీ పూర్తి చేసిన వెంటనే ప్రతిష్టాత్మకమైన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో శాస్త్రవేత్తగా బాధ్యతలు చేపట్టారు. ఒక సామాన్య రైతు కుటుంబం లేదా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన మహిళ దేశం గర్వించే స్థాయికి ఎదగడం వెనుక ఆమె పట్టుదల మరియు కఠోర శ్రమ దాగి ఉన్నాయి.

గడిచిన 20 ఏళ్లుగా ఇస్రోలో వివిధ హోదాల్లో సేవలందిస్తున్న నందిని, భారతదేశపు ప్రతిష్టాత్మకమైన 14కు పైగా అంతరిక్ష మిషన్లలో కీలక పాత్ర పోషించారు. ఆమె కేవలం ఒక శాస్త్రవేత్తగానే కాకుండా, ప్రాజెక్ట్ మేనేజర్ మరియు మిషన్ డిజైనర్‌గా తనదైన ముద్ర వేశారు. సంక్లిష్టమైన అంతరిక్ష ప్రయోగాల రూపకల్పనలో ఆమె చూపిన నైపుణ్యం ఇస్రో సాధించిన పలు విజయాల్లో కీలకమైంది. అంతరిక్ష రంగంలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడంలో ఆమె ఒక రోల్ మోడల్‌గా నిలిచారు. భారతదేశం గర్వంగా చెప్పుకునే 'మంగళయాన్' (మంగళ గ్రహ యాత్ర) ప్రాజెక్ట్‌లో డాక్టర్ నందిని పోషించిన పాత్ర మరువలేనిది.

ఈ చారిత్రాత్మక మిషన్‌లో ఆమె డిప్యూటీ ఆపరేషన్స్ డైరక్టర్‌గా వ్యవహరించి, మిషన్ విజయవంతం కావడంలో రాత్రింబవళ్లు శ్రమించారు. అంగారక కక్ష్యలోకి ఉపగ్రహాన్ని చేరవేయ ండంలో ఎదురైన సాంకేతిక సవాళ్లను అధిగమించడంలో ఆమె వ్యూహాలు ఎంతో తోడ్పడ్డాయి. ఈ విజయం ప్రపంచ దేశాల దృష్టిలో భారతీయ మహిళా శాస్త్రవేత్తల సత్తాను చాటి చెప్పింది.

## మా అయ్య తెలంగాణ తెచ్చిన మొనగాడు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి వాడుతున్న భాష, ఆయన రాజకీయ ప్రయాణం , పాలనపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శేరిలింగంపల్లికి చెందిన కొంత మంది నేతలు పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. పేగులు మెడలో వేసుకోవడం, గుడ్లు పీకి గోటీలాడటం వంటి మాటలు ఒక ముఖ్యమంత్రికి తగునా అని ప్రశ్నించారు. తనకు కూడా ఉర్దూ, హిందీ, తెలుగు, ఇంగ్లీషులో పొల్లు పోకుండా తిట్టడం వచ్చని, కానీ ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని బట్టి సంయమనం పాటిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ సాధించిన నాయకుడు, తన తండ్రి అయిన కేసీఆర్‌ను తిడితే ఒక కొడుకుగా ఆవేశం రావడం సహజమని, రేవంత్ తీరు చూస్తే ఎడమ కాలి చెప్పుతో కొట్టాలనిపిస్తుందని, కానీ ప్రజాస్వామ్యంపై గౌరవంతో ఆగుతున్నామని మండిపడ్డారు. గతంలో రేవంత్ రోడ్ల మీద పెయింటింగ్స్ వేసుకునేవాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏ వ్యక్తి అయినా కష్టపడి పైకి రావడం తప్పులేదని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం దొంగ పనులు, లంగా పనులు చేసి, ఓటుకు నోటు కేసులో బ్యాగులు మోస్తూ దొరికిపోయి జైలుకు వెళ్లారని విమర్శించారు. ఢిల్లీ పెద్దలకు పైసలు ఇచ్చి ముఖ్యమంత్రి పదవి తెచ్చుకున్నారని ఆరోపించారు. సీఎం పదవిలో ఉన్న వ్యక్తికి సంతోషం ఉండాలి కానీ, ప్రజలకు ఇచ్చిన హామీల గురించి అడిగితే ఏడుపు మొహం పెట్టి ఎదురుదాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీకి రావాలంటూ కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసరడంపై కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ గారు బయటకు వచ్చి కేవలం ఒక ప్రెస్ మీట్ పెడితేనే ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టి చలిజ్వరం వచ్చింది. ఇక ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డికి గుండె ఆగి చస్తాడు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చోబెట్టినట్లుగా నేడు తెలంగాణ పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన విద్యాభ్యాసంపై రేవంత్ చేసిన విమర్శలను కూడా కేటీఆర్ తిప్పికొట్టారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ కు ఎందుకు నొప్పని, తాను ప్రపంచమంతా చదువుకున్నానని చెప్పారు. తాను ఆంధ్రాలో చదివితే తప్పని అంటున్న రేవంత్, ఆంధ్రా నుంచి అల్లుణ్ణి తెచ్చుకోవచ్చు కానీ తప్పులేదా అని ప్రశ్నించారు. రేవంత్‌ను ఇకపై చిట్టి నాయుడు అనడమే కాకుండా భీమవరం బుల్లోడు అని పిలవాలన్నారు. తన తండ్రి పేరు చెప్పుకోవడంలో గర్వపడుతున్నానని, తెలంగాణ తెచ్చిన మొనగాడు కాబట్టే బరాబర్ పేరు చెప్పుకుంటానని, రేవంత్ కూడా మంచి పనులు చేస్తే ఆయన పిల్లలు పేరు చెప్పుకుంటారని, లేదంటే మనవడు కూడా పేరు చెప్పుకోడన్నారు.

### బాల పురస్కారం అందుకున్న

## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ

వచ్చింది. అంతకుముందు అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 190 పరుగులతో అద్భుత ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. అవార్డుల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉదయం 7 గంటలకే రాష్ట్రపతి భవన్‌కు హాజరు కావడంతో అతను మ్యాచ్ ఆడలేకపోయాడు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ పురస్కారాలు అందుకున్న చిన్నారులను అభినందించారు. "మీ విజయాలు దేశం మొత్తానికి స్ఫూర్తినిస్తాయి. మీ లాంటి ప్రతిభావంతుల వల్లే భారతదేశం ప్రపంచ వేదికపై వెలుగొందుతోంది" అని ఆమె అన్నారు. వైభవ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన మరో 19 మంది చిన్నారులు కూడా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కాగా, వైభవ్ ఈ సీజన్‌లో విజయ్ హజారే ట్రోఫీలో ఆడే అవకాశం లేదు. జనవరి 15 నుంచి ప్రారంభం కానున్న అండర్-19 ప్రపంచకప్ కోసం సన్నద్ధమయ్యేందుకు అతడు త్వరలోనే భారత జట్టుతో చేరనున్నట్లు సమాచారం.

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆందోళన

మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ వాయు కాలుష్యంపై పర్యావరణ సంస్థలు, నిపుణులు సమర్థవంతంగా పరిష్కారం కనుగొంటారని అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం హానికర పొగమంచు ఢిల్లీలోని అనేక ప్రాంతాలను కమ్మేసింది. దీంతో దృశ్య నాణ్యత కూడా బాగా పడిపోయింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉండటంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4 కింద ఆంక్షల అమలును కొనసాగిస్తున్నారు. ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) గురువారం ఉదయం 220గా నమోదైంది. ఓ సమయంలో 310గా కూడా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.

## సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు

**- జనవరి 18 న ఖమ్మం సభను విజయవంతం చేయాలి**

**- సీపీఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి : కడారి రాములు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని గుమ్మి పుల్లయ్య భవన్, మహాలక్ష్మి వీధిలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా శతాబ్ది ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల్లో సిపిఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. దున్నేవానికే భూమి, కార్మిక హక్కులు, సమాన వేతనం, కనీస వేతనం రూ.26 వేలు, ఈ.ఎస్.ఐ - పీఎఫ్ సౌకర్యాలు అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను విమర్శించారు. ఖమ్మంలో జనవరి 18న జరిగే సిపిఐ 100వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, కెవి అనసూర్య, పండుగ పోచమల్లు,గాజుల పోశెట్టి,నామాల శ్రీను,ఆకుల ఆంజనేయులు,పండుగ చంద్రయ్య,పెంబర్ రాజు, రేగుల రమేష్, రేగుల కనకరాజు,దప్పు శ్రీను,పెంట అంజి, కడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

కస్టడీలోకి తీసుకున్నారు. ఆయన విచారణకు సహకరించడం లేదని భావించి కస్టడీని పొడిగించారు. పదవీ విరమణ తర్వాత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన్ను ఎస్ఐబీ చీఫ్‌గా ఎందుకు నియమించిందనే కోణంలో సిట్ ప్రశ్నించినట్లు సమాచారం. దీని వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని దర్యాప్తు సంస్థ అనుమానిస్తోంది. మాజీ మంత్రి హరీశ్ రావుతో తరచూ ఎందుకు భేటీ అయ్యారని ప్రశ్నించగా, మావోయిస్టుల ముప్పు గురించి వివరించడానికేనని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.(ఈ కేసులో భాగంగా మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుతో కలిపి ప్రభాకర్ రావును విచారించారు. దీంతో పాటు మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వంటి ఉన్నతాధికారుల వాంగ్మూలాలను కూడా సిట్ నమోదు చేసింది. ప్రభాకర్ రావు కస్టడీ విచారణపై జనవరి 16న సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక సమర్పించనుంది. మరోవైపు ఈ కేసులో తదుపరి చర్యలపై ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ సమావేశమై చర్చించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులను కూడా విచారణకు పిలిచే అవకాశం ఉందన్న ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారులు, జర్నలిస్టుల ఫోన్లను ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం అక్రమంగా ట్యాపింగ్ చేసిందని ప్రధాన ఆరోపణ ఉంది.

## కాంగ్రెస్‌లో తిరుగులేని లీడర్‌గా రేవంత్ రెడ్డి

ఇష్టం లేక మౌనంగా ఉంటుంది.

**పార్టీలోనూ..**

మరోవైపు పార్టీలోనూ రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. డీసీసీ కార్యవర్గంలోనూ, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపికలోనూ రేవంత్ చెప్పిన నేతల పేర్లే దాదాపుగా ఫైల్ అవుతున్నాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా రేవంత్ మాటకు జై కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యతను కూడా రేవంత్ రెడ్డి తానే స్వయంగా తీసుకుంటుండటం, ప్రత్యర్థి పార్టీలకు బలంగా సమాధానమిచ్చే మరొక నేత లేరు. అందుకే పార్టీలో వ్యతిరేక గళం విప్పే నేతలు సయితం నేడు సైలెంట్ అయిపోయారు. దీంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తిరుగులేని లీడర్ గా చెలామణి అవుతున్నారు.

## బంగ్లాలో హిందువుల హత్యలపై ఫస్ట్ రియాక్షన్

పరిణామాలను భారత్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు రణ్ ధీర్ జైశ్వాల్ తెలిపారు. అయితే దాడులను తాము అడ్డుకోలేమని విదేశాంగ మంత్రిత్వ శాఖ నిస్సహాయత వ్యక్తం చేశారు. హిందువులపై జరుగుతున్న హింసను మాత్రం ఖండించింద. బాధ్యులను గుర్తించి శిక్షిస్తామని తెలిపారు. తాజాగా బంగ్లాదేశ్‌లో జరిగిన హిందూ యువకుడి హత్యను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నేరానికి పాల్పడిన వారిని న్యాయం ముందు నిలబెట్టాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యక్తిని కొట్టి చంపిన ఒక రోజు తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులపై స్పందించాలని ఇప్పటికే కేంద్రం ఆ దేశ తాత్కాలిక బాస్ యూనుస్ ను కోరింది. అయితే పూర్తిస్థాయిలో ప్రభుత్వం లేకపోవడంతో ఆయన కూడా నిస్సహాయంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మాజీ ప్రధాని బేగం ఖలీజా జియా కుమారుడు తారిఖ్ రెహ్మాన్ దేశంలోకి రీఎంట్రీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఆయన గెలిచి ప్రధాని అయితే పరిస్థితులు కుదుటపడతాయని భారత్ అంచనా వేస్తోంది.

## అసెంబ్లీలోనే చూసుకుందాం

ద్రోహం చేస్తూనే వచ్చిందని, ఇప్పటి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని ఆయన విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలిచ్చారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న జాప్యం, కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై ప్రజల్లోకి వెళ్లడం ద్వారా దక్షిణ తెలంగాణలో పార్టీని మళ్ళీ బలోపేతం చేయవచ్చని కేసీఆర్ భావిస్తున్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను బోర్డు పరిధిలోకి తీసుకురావడాన్ని కేసీఆర్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయని ఈ విషయాన్ని ప్రజలకు బలంగా వివరించాలని ఆయన ప్లాన్ చేస్తున్నారు. కేసీఆర్ ఈసారి విమర్శలకే పరిమితం కాకుండా మళ్ళీ ఉద్యమ తరహా పోరాటాన్ని నిర్మించాలని చూస్తున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారన్న వార్త బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గత కొద్దికాలంగా మౌనంగా ఉన్న పార్టీ శ్రేణులు ఇప్పుడు పోరాటాలకు సిద్ధమవుతున్నాయి. అసెంబ్లీ తర్వాత నిర్వహించే సభలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతాయని పార్టీ భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ఈ సభల్లో ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ తెలంగాణ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తాయని, కేవలం బీఆర్ఎస్ మాత్రమే రాష్ట్ర అస్థిత్వం కోసం పోరాడుతుందని ప్రజలకు వివరించడం కేసీఆర్ వ్యూహంగా కనిపిస్తోంది. తెలంగాణ ద్రోహుల అసలు రంగు బయటపెడతామని కేసీఆర్ చేసిన హెచ్చరికలు రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలు ఎంత ఉత్కంఠభరితంగా ఉండబోతున్నాయో స్పష్టం చేస్తున్నాయి.

## అభివృద్ధి వదిలేసి బూతులు తిట్టుకుంటున్నారు

పార్టీలే ఇప్పుడు రాజ్యాంగ వేదికల నుంచి బూతులు మాట్లాడుతున్నాయ అని అన్నారు. ప్రజలు సుపరిపాలన కోసం ఓటు వేస్తే, 2014 నుంచి రాష్ట్రంలో గలీజ్ రాజకీయాలు తప్ప మరేమీ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు కావాల్సింది ఉద్యోగాలు, పెట్టుబడులు, రైతులకు మద్దతు, మెరుగైన పట్టణ మౌలిక సదుపాయాలని, కానీ రోజూ అధికార, ప్రతిపక్షాల మధ్య తిట్ల పోటీలు కాదని బండి సంజయ్ హితవు పలికారు.

## అవతార్ సినిమా కంటే రామాయణం, మహాభారతం గొప్పవి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "వేల ఏళ్ల క్రితమే హరప్పా నాగరికత ద్వారా అర్బన్ ప్లానింగ్‌ను ప్రపంచానికి పరిచయం చేశామని, యోగా, ఆయుర్వేదం వంటి శాస్త్రాలను అందించామని గుర్తుచేశారు. తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, సున్నాను, చదరంగాన్ని కనిపెట్టిన ఘనత మనదే. ఆర్యభట్ట, భాస్కరాచార్య, కౌటిల్యుడు వంటి మహానుభావులు మనకు స్ఫూర్తి" అని అన్నారు. రెండు వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటాతో భారత్ నాలెడ్జ్ ఎకానమీలో సూపర్ పవర్‌గా ఉండేదని, విదేశీ పాలన, కొన్ని విధానాల వల్ల వెనుకబడ్డామని తెలిపారు.దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, దేశాభివృద్ధికి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేస్తున్న కృషి శ్లాఘనీయమని కొనియాడారు. "తిరుగులేని యువశక్తి మన దేశం సొంతం. ఇదే మనల్ని అగ్రస్థానంలో నిలుపుతుంది. దేశాభివృద్ధికి వాజ్‌పేయి పునాదులు వేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. మన కుటుంబ వ్యవస్థ గొప్పదని, పిల్లలకు మన పురాణాల గురించి వివరించాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను కూడా చంద్రబాబు వివరించారు. ఏపీలో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలోనే రాష్ట్రం నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నామని తెలిపారు. విశాఖలో గూగుల్ వంటి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నాయని వెల్లడించారు. సదస్సు ప్రారంభానికి ముందు చంద్రబాబు, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో కలిసి ప్రాంగణంలోని స్టాళ్లను సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన పలు పరికరాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, మంత్రి అనగాని సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## కొత్త సంవత్సరం వేళ 'జీరో డ్రగ్స్' లక్ష్యం

టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, వెస్ట్‌జోన్, సీసీఎస్ తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆయా విభాగాలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'జీరో డ్రగ్స్' విధానమే లక్ష్యంగా కఠిన చర్యలు చేపట్టాలని ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో డ్రగ్స్ వినియోగాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నేటి నుంచే నగరంలోని పబ్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఈవెంట్లు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. ప్రధాన వేదికలతో పాటు సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హాస్టళ్లలో జరిగే ప్రైవేట్ పార్టీల పైనా నిఘా ఉంటుందన్నారు. గత రెండేళ్లలో డ్రగ్స్ కేసుల్లో నిందితులుగా ఉన్నవారి కదలికలను నిశితంగా గమనిస్తున్నామని సజ్జనార్ వెల్లడించారు. డ్రగ్స్ సరఫరా చేసేవారు, వాటికి అలవాటుపడిన వారి జాబితా సిద్ధం చేసి వారిపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించినట్లు తెలిపారు. నగరానికి కొత్తగా వచ్చేవారి వివరాలను కూడా ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. మైత్రివనం, నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్, కేబీఆర్ పార్కు వంటి రద్దీ ప్రాంతాల్లో పటిష్టమైన చెక్ పోస్టులు, బ్యారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హాస్టళ్లలో జరిగే ప్రైవేట్ వేడుకలపై కూడా నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిఘా పేరుతో సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పోలీసులు అందరూ సమన్వయంతో పనిచేసి నగర పోలీసు ప్రతిష్ఠను పెంచాలని సూచించారు.

## స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పని చేయండి.

- చిన్నకృష్ణ స్వీట్ స్టాల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.
- రామయ్య పేట గీతామందిరం వద్ద నూతన బోరు ను ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓడి చెరువు:26** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు ఓడి చెరువు మండల కేంద్రంలో చిన్న కృష్ణ స్వీట్ స్టాల్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమడ గూరు, ఓడి చెరువు మండలాల టీడీపీ నాయకులతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ బలోపేతం ,స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో సమిష్టిగా మూడు పార్టీల కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అభివృద్ధి పనులను చేపట్టిందని గుర్తు చేశారు. గత వైసిపి పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గ్రామాల్లో కనీసం విద్యుత్ దీపాలు కూడా వేయలేకపోయారని గుర్తు చేశారు. 2026 లో స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరాలని అందుకు ప్రజలకు తగిన విధంగా కష్టపడి పనిచేయాలని కోరారు. అనంతరం రామయ్య పేట గీతామందిరం వద్ద నూతన బోరు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు ఓడి చెరువు బీసీ కాలనీలో మృతి చెందిన టిడిపి కార్యకర్త రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు ఆయన సతీమణి జ్యోతిని వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఓదార్చారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతుడు సతీమణి జ్యోతికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒడిసిలో వెన్నెముకకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి సోదరుడు పిట్టా ప్రభాకర్ రెడ్డిని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం పొందాలని మాజీ మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జడ్పీటీసి పిట్టా ఓబుల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, స్వీట్ స్టాల్ నిర్వాహకులు జగదీశ్వర్ రెడ్డి, సున్నం సర్పంచ్ కుమారుడు నాగేంద్ర , మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు నిజాం కంచి సురేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విటమిన్ బి12 డెఫిషియెన్సీ..!

- డాక్టర్. డిసి తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్



**కరీంనగర్** ఎక్కువ స్ట్రెస్‌కి గురయ్యే ఉద్యోగాల్లో ఉన్న వారికి తరచూ విటమిన్ బి12 డెఫిషియెన్సీ ఏర్పడుతూ ఉంటుంది. మానసిక వత్తిడి శరీరంలో పెద్దమొత్తంలో బి విటమిన్స్‌కి ఖర్చుచెయ్యడం దీనికి ప్రధాన కారణం.అవగాహన కోసం సలహాలు:శరీరంలో అసమతౌల్యత ఏర్పడింది అని ఈ సంకేతాలను బట్టి అర్థం చేసుకోవాలి. చాలామందికి దీనికి పరిష్కారంగా ఎక్కువ డోసుల్లో బి కాంప్లెక్స్ టాబ్లెట్లని తీసుకుంటూ ఉంటారు. సమస్య సాల్వ్ అయినట్లు ఉంటుంది గానీ, సమస్య అసలు కారణాలు అర్థం చేసుకోకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందితే ఉపయోగం ఉండదు.సమస్య మూలాల్లోకి వెళితే:ఒత్తిడి అనేది మనస్సు, శరీరాలను ఒక స్థాయికి మించి అలసటకు గురిచేస్తే ఏర్పడేది. అది విపరీతంగా ఆలోచించడం కావచ్చు, శారీరక కష్టం చెయ్యడం కావచ్చు. శరీరం, మనస్సు యొక్క సామర్థ్యాలకు మించి వాటిని వాడితే అది రాజసిక గుణాన్ని శరీరంలో పెంచుతుంది. అంటే ఒక వెహికిల్‌కి దానికి ఉద్దేశించ బడిన స్పీడ్ కన్నా విపరీతమైన స్పీడ్‌తో నడపడం లాంటిది అన్నమాట.విటమిన్ డి. లోపాన్ని గుర్తించే లక్షణాలు:కండరాల బలహీనత: ఎలాంటి కారణం లేకుండా కండరాల పరిమాణం తగ్గడం, అనవసరంగా నొప్పిగా అనిపించడం విటమిన్ డి. లోపానికి సంకేతం. నాడీ కణాలకు సరిగా విటమిన్ డి. అందనప్పుడు అలాంటి సమస్య మొదలవుతుంది. డిప్రెషన్:విటమిన్ డి. లోపిస్తే డిప్రెషన్ వేధిస్తుంది. అనవసరంగా డిప్రెషన్ కు లోనవడం, చిన్న విషయానికి ఎక్కువగా చింతించడం వంటి లక్షణాలు విటమిన్ డి. లోపాన్ని సూచిస్తాయి. నొప్పి:ఎక్కువగా నొప్పులకు గురవుతున్నారంటే జాగ్రత్త వహించడం మంచిది. ఎన్ని రోజులైనా..తలనొప్పి, కండరాల నొప్పి వంటివి తగ్గడం లేదంటే..ఒకసారి విటమిన్ డి. టెస్ట్ చేయించు కోవడం మంచిది. ఎముకలు:విటమిన్ డి. కి ఎముకల ఆరోగ్యానికి చాలా దగ్గరి సంబంధముంది. విటమిన్ డి. లోపిస్తే ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది. బీపీ: విటమిన్ డి.లోపిస్తే బ్లడ్ ప్రెషర్ పెరిగే అవకాశముంది. గుండె ఆరోగ్యంలో విటమిన్ డి. ప్రధానం. ఒక వేళ బీపీ పెరిగిందని అనిపించినా,చిన్న విషయాలకూ చిరాకు పడుతున్నా..విటమిన్ డి. పై శ్రద్ధ వహించాలి. వెంటనే డాక్టర్ ని సంప్రదించి జాగ్రత్త పడాలి. చిరాకు:చీటికి మాటికి చిరాకులకు, కోపానికి గురవుతున్నారా.. అయితే మీ శరీరంలో విటమిన్ డి. ఏ స్థాయిలు ఎలా ఉన్నాయో చెక్ చేసుకోండి. విటమిన్ డి. లోపిస్తే మెదడులో మానసిక ఒడిదుడులపైపై ప్రభావం.దీన్ని సరిచెయ్యాలంటే లక్షణాలు కనిపించగానే విటమిన్ డి.టాబ్లెట్స్ వేసుకుని సమస్యని దాచిపెట్టడం కాదు,మన మానసిక వత్తిడిని తగ్గించుకోవడం సరైన పరిష్కారం.. డాక్టర్. డిసి తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ అన్నారు.

## పెదబుడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- సర్పంచ్ దాసుబాబు



**అరకులోయ** పెదలబుడు పంచాయతీ పరిధిలో పెదలబుడు, శరభగూడ గ్రామాలలో 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆ గ్రామ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పెదలబుడులో 250 మీటర్లు పొడవు గల సీసీ డ్రైన్, పంచాయతీ పరిధిలో ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు 5000 లీటర్లు రక్షిత ట్యాంకు నిర్మాణానికి ఆయన కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. శరబగూడ గ్రామంలో 150 మీటర్లు సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పంచాయతీ పరిధిలో ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామం పరిధిలో రక్షిత మంచినీరు డ్రైన్ల నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రజలు మెరుగైన జీవన విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే గ్రామపంచాయతీలకు కొద్దిగా విలువ పెరిగిందని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు దిష్టిబొమ్మలా ఉన్నారే తప్ప గ్రామపంచాయతీ పరిధిలో చెత్తను ఊడ్చేందుకు రూపాయి కూడా విదల్చని దుర్భర పరిస్థితి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీలకు 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఇవ్వడం ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వ హయంలో పూర్తిగా పంచాయతీలకు రావలసినటువంటి నిధులను కూడా దుర్వినియోగం చేసి సొంత పథకాలకు వినియోగించుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం పంచాయతీలకు దక్కాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులతో పాటు అదనంగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య నిర్వహణ అధికారి, వైస్ సర్పంచ్ నిర్మల చందు , వార్డ్ మెంబర్ సోమరాజు గారు, నాగరాజు , లక్ష్మణరావు ఎంపిటిసి ఎల్వి భీమరాజు , టిడిపి పంచాయతీ అధ్యక్షులు బోయి దామోదర్ , పిఎసిఎస్ డైరెక్టర్ ఎల్.బి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించినడీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి.



**బద్వేలు** కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ ప్రధాన కార్యాలయం నందు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని 4500 కోట్ల రూపాయలు లక్ష్యంగా చేసుకొని కచ్చితంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రతి ఉద్యోగి తన వంతు కృషి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో రుణాలు మంజూరు చేసి ఇటు రైతాంగానికి అటు బ్యాంకు అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారుకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం



**సిద్దిపేట** గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన 94 మంది సర్పంచ్ లను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి , ఎలక్షన్ రెడ్డి,మాజీ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,ఇతర ముఖ్య నేతలుపాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు.గజ్వేల్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లుగా గెలిచి ప్రజా పాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తీసుకుంటున్న.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్,రాబోయే శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల వరకు మీరే గ్రామాల్లో బలం.గతంలో సర్పంచ్ లకు అనేక ఇబ్బందులు ఉండేవిఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్లు బోనస్ లాంటి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సర్పంచ్ లది.ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి గ్రామాలకు ప్రత్యేక ఫండ్ ద్వారా అభివృద్ధి చేసేలా గ్రామాల్లో ఉన్న సమస్యలపై నివేదిక ఇవ్వండి అవసరమైన చోట బస్సులు ఇస్తాం.సమస్యల పరిష్కారానికి మీ బలం తోడవుతుంది.ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలివచ్చే దారిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కనబడింది అక్కడికి ఎవరు వెళ్ళడం లేదు,వచ్చే సారి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండాలి.ప్రజలు చెప్పే సమస్యలు పరిష్కారం దిశగా మేము అండగా ఉంటాం.సిద్దిపేట జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కి అండగా ఉంటూ మనోధైర్యాన్ని ఇస్తున్నాంకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా బాధ్యతగా వ్యవహరిస్తాం.మేము ఎన్ని చేసిన గ్రామాల్లో కనబడేది మీరు పార్టీ గౌరవాన్ని, ప్రభుత్వ గౌరవాన్ని కాపాడేలా మీరు ముందుండాలి.కాంగ్రెస్ శాసన సభ్యుడు లేని నియోజకవర్గల్లో ప్రత్యేక చొరవ తీసుకుని మీకు అండగా ఇంచార్జి మంత్రి ఉంటారు.ఓడిపోయిన వారిపై సానుభూతి ఉంటుంది వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో మీరు గెలవాలి.ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా మనం పని చేయాలిసర్పంచ్ లుగా గెలిచిన అందరికీ పార్టీ పక్షాన ప్రభుత్వం పక్షాన అభినందనలు శుభాకాంక్షలు.

## ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు



**తుగ్గలి:** తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి, పెండేకల్ ఆర్.ఎస్,రామకొండ గ్రామాలలో సిపిఐ శత జయంతి ఉత్సవాలను సిపిఐ నాయకులు, కార్యకర్తల శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,తుగ్గలి మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్,రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఉమాపతి లు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఐ శత జయంతి ఉత్సవాలలో భాగంగా సిపిఐ జండాలను వారు ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య కు మండల సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మూడు గ్రామాలలోని సిపిఐ సీనియర్ నాయకులను కూడా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిపిఐ శత జయంతి వేడుకలలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజల,రైతుల సమస్యలను పరిష్కరించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలియజేశారు. 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఎంతోమందికి ధైర్యాన్ని నింపిందని వారు తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి పార్టీ మనుగడకు మరింత గట్టి పునాది వేయాలని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంపల్లి టైలర్ లాలన్న,చాకలి లాలప్ప,పెండేకల్ ఆర్.ఎస్ హోటల్ వీరారెడ్డి,ఉమాపతి, రామకొండ గ్రామం మాజీ సర్పంచ్ పద్మావతమ్మ,కుడుముల రాముడు, గోపాల్,మీసాల పెద్దయ్య,మండలం సహాయ కార్యదర్శి సూరారెడ్డి,రాంపల్లి గ్రామ కార్యదర్శి రంగుడు,పెండేకల్ గ్రామం కార్యదర్శి మాబు పిరా, రామకొండ గ్రామం కార్యదర్శి మద్దిలేటి, వినోదు,ప్రతాప్,సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొని శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు..

- దేవనకొండలో ఘనంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు..
- దేవనకొండలో భారీ బైక్ ర్యాలీ, అనంతరం అరుణ పథకావిష్కరణ.

**దేవనకొండ** భారత గడ్డపై సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భముగా ప్రజా పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి పేర్కొన్నారు. శుక్రవారం దేవనకొండ మండల కేంద్రంలో సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు సంత మార్కెట్ నుండి బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలయం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం ముందు అరుణపతాకాన్ని సీనియర్ నాయకులు కే. మద్దిలేటి శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ లో సిపిఐ ఆర్భవించిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. నేటితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో నాటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ భవనం ప్రారంభించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల సాధనలో పోరాటాలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిన పార్టీ సిపిఐ అన్నారు. వెట్టిచాకిరి విముక్తికై, నిరంకుశ నైజాం నవాబును గద్దె దించడానికి మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ పార్టీ దేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, నరసింహులు, కిష్టన్న, వీరాంజి, హరిచంద్ర, దస్తగిరి, నరసింహులు, తిక్కయ్య, నాగరాజు, కండప్ప, రాజశేఖర్, కృష్ణ, శేఖర్, రామాంజి ,భాస్కర్, హనుమప్ప, నాగన్న, ప్రసాదు, రఫీ, మధు, ఆచారి, ఓంకార్, మహదేవ్, మహేష్, శ్రీనివాసులు, కోదండ, గోపాల్, రామంజి, విజయ్, చంటి, నాగేష్, ఖాదర్, లక్ష్మన్న, రమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం

**తుగ్గలి:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.శుక్రవారం రోజున ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో మండల పరిధిలోని గల చెన్నంపల్లి,కడమకుంట్ల రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన రైతుల ద్వారా భూ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలను వారు స్వీకరించారు. ఈ ప్రత్యేక రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల అందజేసిన అర్జల ఆధారంగా భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రవి తెలియజేశారు.27వ తేదీన అనగా శనివారం రోజున ఎర్రగుడి,జొన్నగిరి, పగిడిరాయి రెవెన్యూ గ్రామాలకు సంబంధించి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని,ఈ అవకాశాన్ని భూ సమస్యలు గల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కృష్ణారెడ్డి, నవీద్ పటేల్ రెడ్డి,నాగేంద్ర,వీఆర్ఏ శేఖర్,శభాష్ పురం మోహన్ తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లాకై 17వ రోజుకి చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

- అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం అందజేసిన జేఏసీ నాయకులు



**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో రాయలసీమ లో అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాగా చేయాలని ఎమ్మిగనూరులో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అనంతరం 17వ రోజున దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు గణేష్, ఆఫ్రిది, శేఖర్, కృష్ణ, రాజు, యేసుబు, సత్య రెడ్డి, బాల రాజు, భాతకన్నా మాట్లాడుతూ ఆదోని డివిజన్లో ఉన్న కోస్గి కౌతాళం ఆలూరు మంత్రాలయం మండలాల్లో సాగునిరు త్రాగునీరు లేక ప్రతి సంవత్సరం వేల కుటుంబాలు వలసలు వెళ్తున్నాయని, దీని ద్వారా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆదోని జిల్లా అయితే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి అవుతాయని రైతులుకు సాగునీరు తాగునిరు అందించవచ్చు అని,అలాగే సరైన ఉద్యోగాలు లేక ఎంతో మంది యువత వేరే రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని అదే ఆదోని జిల్లా అయితే ఇక్కడ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని దీని ద్వారా యువత కు ఇక్కడ ఉపాధి దొరుకుతుందని వారు తెలిపారు. ఆదోని జిల్లాకై వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని అందుకే జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు హనీఫ్ ప్రసాద్ సత్తన్న ఎల్లప్ప నరసింహుడు రాముడు వీరేష్ చేనేత నాగరాజు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు

## కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగిరింది

**వనపర్తి** ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి .నీళ్లు ఇవ్వడానికి చేతకాక క్రాప్ హాలీడే ఇస్తున్నారు .రైతులు కష్టపడుతుంటే జిల్లా మంత్రి విహార యాత్ర చేస్తున్నాడు .పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై సమావేశం .సోలిపూర్, సవాయి గూడెం ఫలితాలపై మీద కోర్టు లో కేసులు వేసాం..పెట్టుబడి లేని వ్యాపారం అంటే ఒక్కటే ఇతరులను విమర్శించడం..మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఅధికార పార్టీ అహం, మద్యం, డబ్బుల ముందు ఫోటీ లో నిలబడి గులాబీ జెండా మెడలో వేసుకుని ప్రజాక్షేత్రంలో యుద్ధం చేసి కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగుర వేశారని ఎన్ని అడ్డంకులు సృటించిన రాష్ట్ర స్థాయి లో చరిత్ర సృష్టిచారు గోపాల్ పేట మండల ప్రజలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని తన నివాస గృహం నుండి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రాజాపేట గ్రామ శివారులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మీద అధికారం లోకి వచ్చిన తరువాత రెండు నెలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని లక్షల మంది రైతులు యూరియా కోసం నిలబడ్డారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవి విమరణ తరువాత రావాల్సిన డబ్బు లు ఇవ్వలేదని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో 60 మంది విద్యార్థులు చనిపోయారు, 700 మంది రైతులు చనిపోయారని ఇవ్వని ప్రభుత్వ వైఫల్యంకు నిదర్శనమన్నారు. నీళ్లు అదించడానికి చేత కాక జూరాల ప్రాజెక్టు నుండి 45 రోజులు వరద నీరు వృధాగా సముద్రం లో కలిసిన తరువాత కే ఎల్ ఐ మోటార్లు ఆన్ చేసారని వరద నీరు వచ్చిన సమయంలో ఆన్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. జూరాల ప్రాజెక్టు కు పైన గల ప్రభుత్వం తో మాట్లాడి గతంలో నీళ్లు అందించి క్రాప్ హాలీడే అనేది లేకుండా చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వరద నీరు సముద్రం లోకి వెళ్లిన తరువాత కర్ణాటక తో మాట్లాడలేక క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. నీళ్లు లేక రైతులు కష్టపడుతుంటే ఇక్కడ ఉన్న జిల్లా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిలలో విహార యాత్ర చేస్తున్నాడని అయన విమర్శించారు. గులాబీ పార్టీ పుట్టినప్పటి నుండి ఎన్ని ఉద్యమాలు జరిగిన, ఎన్నికలు జరిగిన గులాబి నాయకుల పోరాటం వెల్లకట్టలేనిదని పోరాడి ఓడిపోయినా వాళ్లు బాధ పడలేదు ఇక్కడికే అయ్యిపోయేలేదని భవిష్యత్ ఉందన్నారు. ప్రభుత్వం జెడ్పిటిసి, ఎంపిటిసి ల ఎలక్షన్ పెట్టడం లేదని పెడితే ప్రస్తుతం రైతు భరోసా ఇవ్వాలి కాదా అవి ఇవ్వలేక జెడ్పి టీసి, ఎంపిటిసి ఎన్నికల గురుంచి మాట్లాడడం లేదని నిధులు వస్తాయి కాబట్టి రెండు సంవత్సరాల తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలు పెట్టారని ఆ కోవలోనే నిధులు ఎక్కడ తిరిగి పోతాయని ఉద్దేశ్యంతో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది ఎంత వరకు ఆపితే అంత వరకు ఆపడానికి జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను వాయిదా వేస్తున్నారన్నారు ఎమ్మెల్యే, మంత్రులు విధాన పరమైన నిర్ణయాలు మాత్రమే అనుసరించాలి తప్ప పూర్తి స్థాయి లో గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచులకు చెక్ పవర్ ఉంటుంది. ప్రతి అంశం లో విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి. ప్రజలతో సఖ్యతతో ఉండాలని నూతన సర్పంచులకు అయన సూచించారు. గ్రామ పంచాయతీ లలో పాలక మండలి సమావేశం, ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ పెట్టాలని అందుకు సంబందించి కార్యదర్శి కు ఆదేశాలు ఇవ్వాలి సభలో చర్చించాల్సిన అంశాలను ఎజెండా లో పొందు పరిచి మాట్లాడాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆదిలాబాద్, : నేరడిగొండ మండల పరిధిలోని బోథ్ రోడ్డు చించోలి హనుమాన్ ఆలయం వద్ద ట్రాలీ ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు బలంపూర్ గ్రామం, బజరత్నూర్ మండలం వాసి. ఆటోలో ఉన్న మరికొందరికి తీవ్ర, స్వల్ప గాయాలయ్యాయి. వీరిని కూడా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




బోథ్, : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కుచ్చులాపూర్ గ్రామంలో మావల సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీజీబీ సుంకిడి మేనేజర్ విజయ్ రాజేంద్ర పాటిల్, కౌన్సిలర్లు కమలాకర్, సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, కేవైసీ చేసుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లను బ్యాంకు లేదా ఉద్గమ్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని తెలిపారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు బానిస..

# కుమారుడిపై తల్లి ఫిర్యాదు

నిర్మల్, : ఆదిలాబాద్ టూటౌన్ లో ఆన్‌లైన్ గేమ్లకు బానిసగా మారిన తన కుమారుడిపై తల్లి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. విద్యానగర్ కు చెందిన సామెరా బీ తన కుమారుడు షేక్ సోహెల్ ఆన్లైన్లో ఆటలు ఆడుతూ డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా, తరచూ డబ్బులివ్వాలని తల్లిని, భార్యను శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

## కేంద్ర, జిల్లా మంత్రులకు

# ఆదిలాబాద్‌లో ఘన సన్మానం

ఖానాపూర్, : ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు పెన్ గంగా గెస్ట్ హౌస్‌లో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని మంత్రులకు శాలువాలు కప్పి సత్కరించారు. అధికార కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.

# గొల్లమడ మహిళా సంఘ భవన, పాఠశాల గోడకు రూ.20 లక్షలు మంజూరు

ముథోల్, : నర్సాపూర్ (జి) మండలం గొల్లమడలో మహిళా సంఘ భవన నిర్మాణం కోసం రూ.10 లక్షలు, ఉన్నత పాఠశాల గోడ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేయించినందుకు గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించిన అధికారిక జారీ పత్రాలను వారికి అందజేశారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన

# పచ్చునూరు సర్పంచ్, వార్డు మెంబర్లు



మానకొండూరు, : మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్, వార్డు సభ్యులు తాళ్ల వెంకటేశ్, నెలవేణి సుశీల, కోమల్ల నరేష్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్ఎండీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పచ్చునూరు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, గ్రామ అవసరాల మేరకు చేపట్టే అభివృద్ధి పనులకు అధిక నిధులు కేటాయిస్తానని, గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

# అదనపు కట్నం వేధింపులు.. గర్భిణీ ఆత్మహత్య

హుజూరాబాద్, : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో అదనపు కట్నం వేధింపులు తాళలేక ఆరు నెలల గర్భిణీ అయిన అంజలి (21) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

మార్చి 10న భూపాలపల్లి జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేశ్‌తో వివాహమైంది. అప్పటి నుంచి అదనపు కట్నం కోసం వేధింపులు ఎదుర్కొంటున్న అంజలి, దసరా పండగకు తల్లిగారింటికి వచ్చింది. భర్త వెంకటేశ్ కుటుంబ సభ్యులతో వచ్చి తీసుకెళ్లడానికి ప్రయత్నించగా, అంజలి అత్తింటికి వెళ్లడానికి ఇష్టపడక ఆత్మహత్య చేసుకుంది.

# కబడ్డీ ప్రాంగణానికి రూ. 40 లక్షలు: మంత్రి

కరీంనగర్, : కరీంనగర్లో కబడ్డీ క్రీడా ప్రాంగణం నిర్మాణానికి రూ. 40 లక్షల నిధులు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా మైదానాలను అభివృద్ధి చేసిందని ఆయన గుర్తుచేశారు. సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంగణం నిర్మాణం జరుగుతుందని, క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఇల్లంతకుంట నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

చొప్పదండి, : రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో శుక్రవారం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ మామిడి రాజు, ఉపసర్పంచ్ మూగ నాగరాజు శర్మ, వార్డ్ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు గోశాలకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఉపసర్పంచ్ నాగరాజు శర్మ సృష్టి, పర్యావరణ సమతుల్యతలో గోవుల పాత్ర అమోఘమని, పూర్వీకులు అందించిన గోవుల ద్వారా సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు గోవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# కొండగట్టులో ఆటో బోల్తా

సిరిసిల్ల, : మల్యాల మండలం కొండగట్టు ఘాట్ రోడ్డుపై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. దైవ దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో ఆటో బ్రేకులు ఫెయిలై బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఆటోలోని నలుగురికి గాయాలైనట్లు తెలుస్తోంది. అదృష్టవశాత్తు ఎదురుగా వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భక్తులు అంబులెన్స్కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భక్తుల భద్రతపై నిరంతరం నిఘా పెట్టాం

వేములవాడ, : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయంలో దర్శనాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న 7 మందిపై కేసులు నమోదు చేసినట్లు వేములవాడ ఏఎస్ఐ రుత్విక్ సాయి వెల్లడించారు. మేడారం జాతర సందర్భంగా వేములవాడలో భక్తుల రద్దీ పెరగడంతో దళారులు దర్శనాల పేరుతో దందా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు శుక్రవారం మీడియాకు తెలిపారు. భక్తులు ప్రైవేట్ వ్యక్తులను నమ్మవద్దని, ఆలయ కౌంటర్లలో మాత్రమే టికెట్లు తీసుకోవాలని సూచించారు. భక్తుల భద్రతపై నిరంతరం నిఘా పెట్టామని పేర్కొన్నారు.

# గ్రామాభివృద్ధి నా అజెండా

## – స్వతంత్ర అభ్యర్థి కిరణ్ కుమార్



వైరా, : వైరా నియోజకవర్గం సింగరేణి మండలం గంగారం తండా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన నూనావత్ కిరణ్ కుమార్, గ్రామ అభివృద్ధి తన అజెండా అని, తనకు ఏ జెండాలు లేవని తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చిన తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు కాంగ్రెస్ నాయకుల వీడ్కోలు

ఖమ్మం, : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ విదేశీ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు అనిల్, యువసేన కమిటీ సభ్యులు తగరం రాంబాబు, తగరం నాగరాజు, తగరం వెంకయ్య, కన్నెకంటి హర్షవర్ధన్, మరియు ఖమ్మం జిల్లా స్వేరో అధ్యక్షులు తగరం శ్రీకాంత్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలికారు. ఈ భేటీ విదేశీ పర్యటనకు ముందురోజు జరిగింది.

# దుకాణదారులకు బయో డిగ్రేడబుల్ కవర్లు పంపిణీ

మధిర, : ఖమ్మం గాంధీ చౌక్ ప్రాంతంలో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా కేఎంసీ అధికారులు శుక్రవారం దుకాణదారులకు, చిరువ్యాపారులకు బయో డిగ్రేడబుల్ కవర్లను ఉచితంగా అందజేశారు. ఒక్కో దుకాణానికి కేజీ కవర్లను అందించారు. ఈ సందర్భంగా ఏఎంసీ అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని, బయో డిగ్రేడబుల్ కవర్లను మాత్రమే ఉపయోగించాలని వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# ఖమ్మంలో ఎన్ఐఏ సోదాలు అవాస్తవం

పాలేరు, : ఖమ్మంలోని రెండు విద్యాసంస్థల యాజమాన్యాల ఇళ్లలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సోదాలు జరిగినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు. పాలస్తీనాకు సంఘీభావంగా కొన్ని నెలల క్రితం జరిగిన ర్యాలీ నేపథ్యంలో ఈ వార్తలు వెలువడ్డాయి. అయితే, కొద్ది రోజుల క్రితం సీబీఎస్ఈ ప్రాంతీయ అధికారి ఒకరు పాఠశాలల ప్రిన్సిపాళ్లతో చర్చించినట్లు సమాచారం.

# అదనపు కట్నం వేధింపులు.. గర్భిణీ ఆత్మహత్య

భూపాలపల్లి, : పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో అదనపు కట్నం వేధింపులు తాళలేక ఆరు నెలల గర్భిణీ అయిన అంజలి (21) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మార్చి 10న భూపాలపల్లి జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేశ్‌తో వివాహమైంది. అప్పటి నుంచి అదనపు కట్నం కోసం వేధింపులు ఎదుర్కొంటున్న అంజలి, దసరా పండగకు తల్లిగారింటికి వచ్చింది. భర్త వెంకటేశ్ కుటుంబ సభ్యులతో వచ్చి తీసుకెళ్లడానికి ప్రయత్నించగా, అంజలి అత్తింటికి వెళ్లడానికి ఇష్టపడక ఆత్మహత్య చేసుకుంది.

# విద్యుత్ షాక్‌తో కాంట్రాక్టు ఉద్యోగి మృతి



వరంగల్ వెస్ట్,: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలోని కాచనపల్లికి చెందిన ఓ రైతు తమ విద్యుత్ మోటారుకు ఫీజులు ఆగడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, విద్యుత్ శాఖ కాంట్రాక్టు ఉద్యోగి ఊకే వెంకటేశ్వర్లు మోటారును పరీక్షిస్తుండగా, అనుకోకుండా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతుల ఆందోళన, రోడ్డెక్కిన రైతులు

వరంగల్ ఈస్ట్, : ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్‌లో యూరియా కొరతపై రైతులు శుక్రవారం తొర్రూర్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సకాలంలో ఎరువులు అందడం లేదని, యూరియా బస్తాల కోసం గంటల తరబడి వేచి చూసినా ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా నిల్వలను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జాఫర్‌ఘడ్ రోడ్లు అధ్వానం: అధికారులు స్పందించాలని స్థానికుల డిమాండ్

జనగామ, : జనగామ జిల్లా జాఫర్‌ఘడ్ మండలానికి చెందిన సాగరం, తిడుగు, కోనచలం గ్రామాల్లోని రోడ్లు గత వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, అధిక సంఖ్యలో ట్రాక్టర్ల నుంచి ఇసుక రవాణా చేయడం వల్ల అధ్వానంగా మారాయి. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు ఈరోజు మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.

# అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

మెదక్, : అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ, అన్నమయ్య సాహితీ కళా వికాస పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 28న శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు సూత్రపు అభిషేక్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ అకాడమీ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నమయ్య జయంతి వంటివి నిర్వహిస్తూ కళా సేవ చేస్తోంది. ఆధ్యాత్మిక పునరుద్ధరణ లక్ష్యంగా ప్రతి ఏటా శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ములుగు క్రాస్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్స్ లో ఈ కార్యక్రమం జరగనుంది.

# సర్పంచ్ ఫోరం అధ్యక్షుడి ఎన్నికలో ట్విస్ట్‌లు!

నర్సాపూర్, : చిన్నశంకరంపేటలో బుధవారం జరిగిన సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కామారం తండా సర్పంచ్ మోహన్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే, 31 గ్రామపంచాయతీలలోని 16 మంది సర్పంచులు పార్టీలకతీతంగా చిన్నశంకరంపేట సర్పంచ్ %చీ=×% కంజర్ల చంద్రశేఖర్‌ను సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రెండు వేర్వేరు ఎంపికలు చోటుచేసుకున్నాయి.

# నూతన సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించిన హనుమంతరావు

హుస్నాబాద్, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం చల్మెడ కమాన్ నుంచి నిజాంపేట వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులు, వార్డు సభ్యులను హనుమంతరావు ఘనంగా సన్మానించారు. అలాగే ఇతర పార్టీలకు చెందిన నాయకులను కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఆయుత మహా చండీయాగంలో

# పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్

గజ్వేల్, : హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న ఆయుత మహా చండీయాగంలో పాల్గొన్నారు. ఆయన ఆలయానికి చేరుకోగానే వేద పండితులు డోలు, మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. దత్తాత్రేయ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్వాహకులతో యాగ విశేషాలను తెలుసుకున్నారు.

# సర్పంచ్ స్వప్న హరీష్‌ను సత్కరించిన గుర్రాలగొంది గ్రామ ఉద్యోగులు

సిద్దిపేట, : సిద్దిపేట జిల్లాలోని గుర్రాలగొంది గ్రామంలో, గ్రామ ఉద్యోగులు నూతన సర్పంచ్



ఆకుల స్వప్న హరీష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి డాక్టర్ శంకర్ మాట్లాడుతూ, జిల్లాలోనే అత్యధిక ఉద్యోగులు కలిగిన ఈ గ్రామం మరింత అభివృద్ధి చెందడంలో ఉద్యోగులు తమ వంతు పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశంతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన

# ప్రభుత్వ స్కూల్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 26(ఎ.ఎం.ఎస్): నర్వ మండలంలోని కల్వల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద వైన్స్ షాపు ఉండటంతో, సెలవుల సమయంలో పట్టణాల నుంచి వచ్చిన మద్యం ప్రియులు, గ్రామస్తులు పాఠశాల తరగతి గదుల్లోనే మద్యం సేవిస్తూ, చెత్తను అక్కడే వదిలివేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ దుశ్చర్యపై అధికారులు వెంటనే స్పందించి, మద్యం షాపును తరలించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని, మద్యం షాపును తరలిస్తామని చెప్పి ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు.

## పరకాల పట్టణంలో మాజీ ప్రధాని

# మన్మోహన్ సింగ్ కి నివాళులు

పరకాల, : పరకాల పట్టణంలో మన్మోహన్ సింగ్ వర్ధంతినీ పురస్కరించుకొని పరకాల పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ 2004 మే 22న బాధ్యతలు స్వీకరించారన్నారు. 1991లో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల వలన భారతదేశ చరిత్రలో ముఖ్యుడిగా భావించబడ్డాడు అని తెలిపారు.

# వరద బాధితులకు న్యాయం చేయాలి

నర్సంపేట, : వరద బాధితులను ఆదుకోవాలని, 100 ఫీట్ రోడ్ సెంటర్ లైటింగ్ ప్రారంభించాలని సీపీఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ (వెస్ట్) లోని తులసి బార్ నుండి సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీ వరకు రాస్తారోకో నిర్వహించారు. స్లమ్ ఏరియాలో తుఫానుతో నష్టపోయిన ప్రాంతాలను సర్వే చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల నాయకులు కుక్కమూడి రవీందర్ డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ నల్లని శ్రీనివాస్ మాట్లాడుతూ, 100 ఫీట్ రోడ్డు కొట్టుకుపోయిన డ్రాప్ వాల్ తెగిపోయినా ప్రభుత్వం మరమ్మత్తులు చేయట్లేదని, రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నా పట్టించుకోవట్లేదని అన్నారు.

# కేవల్ కిషన్ ఆశయాలకోసం ఉద్యమిద్దాం..

**పేదప్రజల గుండెల్లో పదిలంగా వున్నా మహనీయుడు కేవల్ కిషన్**

**పొలం పల్లి వద్ద సమాది వద్ద స్మృతి వనం ఏర్పాటు చేయాలి..**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పేద ప్రజల గుండెల్లో కేవల్ కిషన్ ఎప్పటికి వుంటారని అయన ఆశయాల కోసం ఉద్యమించాలని ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి బండ నరేందర్ అన్నారు . శుక్రవారం రోజున కామ్రేడ్ కేవల్ కిషన్ 65వ వర్ధంతి సందర్భంగా ఆయన మెదక్ పట్టణములోని రామాలయం వద్ద కేవల్ కిషన్ విగ్రహనికి ముదిరాజ్ మహాసభ నాయకులు విగ్రహనికి పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కేవల్ కిషన్ ఎన్నో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగమును సైతం వదులుకున్నాడు. పేద ప్రజల హక్కుల కోసం పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడు. శ్రామికులను, కార్మికులను ఐక్యం చేశాడు. అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశాడు. ప్రజల్లో రోజు రోజుకూ పెరుగుతున్న చైతన్యం, తిరుగుబాటును చూసి పెత్తందారులు భూస్వాములు వణికిపోయారు. ఈ ధైర్యం కామ్రేడ్ కేవల్ కిషన్ అని, అతన్ని ఎలాగైనా చంపాలని కుట్ర పన్నారు. 1960 డిసెంబర్ 26న పొలంపల్లి దగ్గర రోడ్ యాక్సిడెంట్ చేసి హత్య చేశారు. ఆయనను భౌతికంగా చంపారు. ఆయన ఆశయాలను మాత్రం ప్రజల నుంచి వేరు చేయలేకపోయారు. ఎక్కడైతే కేవల్ కిషన్ హత్య చేయబడ్డాడో అక్కడే ఆయన సమాధిని నిర్మించి ప్రతియేటా ఎడ్లబండ్లతో జాతర ఘనంగా జరుపుకుంటారు. ప్రజల కోసం చేసిన పోరాటంలో మరణం లేని వీరుడు ఎవరైనా ఉన్నారంటే అతడు కామ్రేడ్ కేవల్ కిషన్ యే అని కొనియాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పెట్టిచాకిరి, కుల వివక్షత, అంటరానితనం, స్త్రీలపై వేధింపులు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు.సామాజిక, ఆర్థిక అణచివేతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. సామాజిక వివక్షతపై, జమీందారుల ఆగడాలతో విసిగిపోయిన ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి పోరాటాలు నిర్వహించాడు. మెదక్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కేవల్ కిషన్ చేసిన పోరాటాల జ్ఞాపకంగా పుట్టిన పిల్లలకు కేవల్ కిషన్, కేవల్ కిషణమ్మ వంటి పేర్లు పెట్టుకుని ఆయన పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆ పోరాటాల స్ఫూర్తిని నిత్యం కొనసాగించలాని అన్నారు.. జిల్లా కేంద్రంలో జరిగే అనేక ప్రజా పోరాటాల రూపకల్పనకు కేవల్ కిషన్ భవన్ వేదికగా నిలవడం ఆయన పోరాట స్మృతులను మననం చేసుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అది సూరి బండి గోపాల కృష్ణ గోవింద్ రాజ్, గోదల కృష్ణ, బీమరి కిశోర్, శేఖర్, సందీప్, ప్రభకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చిల్లపల్లె గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

**ప్రజలందరికీ వెన్నుదన్నుగా ఉండి నా వంతు**

**సహాయ సహకారాలు అందిస్తా.**

**యువ సర్పంచ్ గోప్ సంతోష్.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని చిల్లపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పడిన సర్పంచి కొత్త పాలకవర్గం వీరి ఆధ్వర్యంలో గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికైన సర్పంచి గోపి సంతు సేవే పరమావధిగా ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి యొక్క దాహార్తిని తీర్చుకోవడానికి తన సొంత ఖర్చులతో ఒక బోరు బావని వేయించి ప్రజల మన్ననలను చూరగొన్న యువ నాయకుడు గ్రామ సర్పంచ్. అదే విధంగా పాలకవర్గం కూడా పరస్పర సహాయ సహకారాలు అందించి ఆయనకు చేదోడు బాదోడుగా ఉండి ప్రజలకు సేవ చేయుటకు ముందు వరసలో నిలిచిన చిల్లపల్లె గ్రామ సర్పంచ్ పేద ప్రజల రుణం తీసుకోవడానికి ఇలాంటి యువ నాయకున్ని ప్రజలు ఎన్నుకున్నందుకు తన వంతు సేవ చేసే భాగ్యం లభించినందుకు చిల్లపల్లి గ్రామ ప్రజలకు నేను ఎంతో రుణపడి ఉంటానని ఇది ఫస్టీ కాదు చివరిది కాదు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి మంథని మండలంలోని గ్రామపంచాయతీలు అన్నిటిలో కంటే గొప్పగా చిల్లపల్లె గ్రామపంచాయతీని తీర్చిదిద్దుతానని దృఢ కంకణం కట్టుకున్న సర్పంచ్ వీరితోపాటు తుంగల సత్తయ్య అక్కపాక సంపతి ఇంకా గ్రామపంచాయతీ పెద్దలు సబండవర్ణాలు సాయి శక్తులతో గ్రామాన్ని మూడు పువ్వుల ఆరుకాయలుగా తీర్చిదిద్దుతానని నేను గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాను .

## టేక్మాల్ మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

# పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) వైద్యులు అందుబాటులో ఉండి.. సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. టేక్మాల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, , ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? . అని అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూజిల్లా ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యువత చరవాణిని దూరం పెట్టి

# పుస్తకంతో చెలిమి చేయండి

**తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి**

**టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర**



హైద్రాబాద్( ప్రశ్న న్యూస్)మహానగరంలో ఎన్టీఆర్ స్టేడియంలో కొలువుదీరిన 38వ జాతీయ పుస్తక ప్రదర్శనను సందర్శించిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ యువత చరవాణిని దూరం పెట్టి పుస్తకంతో చెలిమి చేయడం ద్వారా విజ్ఞానాన్ని పొందడముతో పాటు మెదడు చురుకుగా ఉంటూ పుస్తకాల నుంచి కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మనలో ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. అంతే గాక పుస్తకాలు మన ఆలోచనలను కొత్త దిశ చూపిస్తూ సృజనాత్మకతను పెంచుతాయంటూ యువతకు తల్లితండ్రులు ఉపాధ్యాయులు పుస్తక పఠనం పై ఆసక్తి పొంపొందిచుటకు కృషి చేయాలన్నారు.

# దంతలపల్లి గ్రామానికి నిధులు మంజూరు చేశారు.

**సర్పంచి చెరుకు తోట సురేష్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని గుమ్మనూర్ గ్రామపంచాయతీ పరిధిలో లక్ష్మీపూర్ నుండి దంతాలపల్లి మీదుగా కాకర్ల పల్లె వరకు గత 40 సంవత్సరాల నుండి దంతాలపల్లి వాసులకు బురదలో మగ్గి బురదలో నుండి నడుచుకుంటూ ఇన్ని సంవత్సరాలు కాలం వెళ్ళబుచ్చారు ఇప్పుడు వచ్చిన నూతన సర్పంచి చెరుకు తోట సురేష్ ఆధ్వర్యంలో మూడు కోట్ల 75 లక్షలు రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు చేసిన శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేసి వారికి రుణపడి ఉంటామని సర్పంచి. కొత్త పాలకవర్గం దంతల పల్లె గుమ్మనూర్, లక్ష్యం పూర్, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జీవో నెం.252 తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ**


**అధ్యక్షులు : తొగరి కరుణాకర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల మధ్య విభజనకు దారితీసే జీవో నెం.252ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వేములవాడ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు తొగరి కరుణాకర్ డిమాండ్ చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ ఒకే రకమైన అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే పాత విధానాన్నే కొనసాగించాలని ఆయన కోరారు. ఇప్పటికే వృత్తిపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న జర్నలిస్టుల మధ్య అక్రిడిటేషన్ పేరుతో భేదాలు సృష్టించడం బాధ్యతారాహిత్యమని తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని సూచించారు.

# బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్తుల డిమాండ్

**- పాలకవర్గానికి వినతి**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల వల్ల మద్యం వినియోగం పెరిగి, అనేక కుటుంబాలు ఆర్థికంగా–సామాజికంగా నష్టపోతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో కొందరి ప్రవర్తన గ్రామ వాతావరణాన్ని కలుషితం చేస్తోందని, ముఖ్యంగా మహిళలు సాయంత్రం వేళ బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ సమస్యలు గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నాయని, యువత తప్పుదోవ పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. మహిళలు, పిల్లలు భద్రంగా జీవించే వాతావరణం కోసం బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో వినిపించారు. గ్రామంలో శాంతి, భద్రత పునరుద్ధరణకు పంచాయతీ వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు

# తడగొండ యువజన నాయకుల అభినందన



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సంగీతం శ్రీనివాస్ ను బోయినిపల్లి మండలం,తడగొండ యువజన నాయకులు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శబరిమళ నుంచి తీసుకువచ్చిన అయ్యప్ప స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆధ్యాత్మిక ఆశీస్సులు అందించారు. కాంగ్రెస్ పార్టీని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో అధ్యక్షులకు యువత తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దయ్యాల రాజశేఖర్, చింతలకోటి మహేష్, చెట్టుకింది చంద్రశేఖర్, నేరళ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి పదేండ్లు జైలు శిక్ష



దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు పది సంవత్సరాల జైలు శిక్ష విధించాలని ఆ దేశ ప్రత్యేక ప్రాసిక్యూటర్ కోర్టును అభ్యర్థించినట్లు స్థానిక మీడియా శుక్రవారం తెలిపింది. మార్షల్ లా విధించేందుకు యత్నించడం, అనంతరం ఆయనను అరెస్ట్ చేయడానికి జరిగిన ప్రయత్నాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలపై ఈ శిక్ష విధించాలని కోరారు. యూన్ ఎదుర్కొంటున్న పలు ఆరోపణలపై ప్రత్యేక ప్రాసిక్యూటర్ కోరిన మొదటి జైలు శిక్ష ఇది. జనవరి 3న కొద్ది గంటల పాటు దేశంలో సైనిక పాలన విధించి దేశంలో రాజకీయ సంక్షోభానికి కారణమయ్యారు. ఆయనను అభిశంసిస్తూ ప్రతిపక్షం నేతృత్వంలోని నేషనల్ అసెంబ్లీ ఓటు వేయడంతో అధికారం నుండి బహిష్కరణకు గురయ్యారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేసేందుకు యత్నిస్తున్న దర్యాప్తు అధికారులను తన భవనంలోకి రాకుండా బారికేడ్లతో అడ్డుకున్న సంగతి తెలిసిందే.

# హెచ్-1బీ వీసాల జారీలో మార్పులు



హెచ్-1బీ వీసా కార్యక్రమంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రధానమైన మార్పులు చేసింది. రాండమ్ లాటరీ పద్ధతికి స్వస్తి చెప్పి నూతన ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రక్రియలో అధిక నైపుణ్యం కలిగిన, ఎక్కువ వేతనం పొందుతున్న ఉద్యోగులకు ప్రాధాన్యత ఇస్తారు. కొత్త నిబంధనలు వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 27న అమలులోకి వస్తాయి. ఇవి 2027 ఆర్థిక సంవత్సరపు హెచ్-1బీ వీసా పరిమితి రిజిస్ట్రేషన్ సీజన్‌కు వర్తిస్తాయి. అమెరికా ఉద్యోగుల వేతనాలు, పని పరిస్థితులు, ఉద్యోగ అవకాశాలను పరిరక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ శాఖ తెలిపింది. ఈ నిర్ణయంతో భారతీయ నిపుణులపై ప్రభావం పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. అమెరికాలో హెచ్-1బీ వీసాలు కలిగిన వారిలో భారతీయుల సంఖ్య అధికంగా ఉన్నదన్న విషయం తెలిసిందే. అధిక నైపుణ్యం కలిగిన, ఎక్కువ వేతనాలు పొందుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడానికి హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలను సవరించడం జరిగిందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ శాఖ వివరించింది. ప్రస్తుతం అమలులో ఉన్న లాటరీ పద్ధతిని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని, తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను తీసుకుంటున్నాయని తెలిపింది. ప్రస్తుతం అమలులో ఉన్న రాండమ్ లాటరీ విధానం స్థానంలో ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని, నైపుణ్యం, వేతనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. హెచ్-1బీ కార్యక్రమం యొక్క అసలైన ఉద్దేశాన్ని ఇది ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఇప్పుడు అమలులో ఉన్న హెచ్-1బీ రిజిస్ట్రేషన్ రాండమ్ ఎంపిక ప్రక్రియను అమెరికా కంపెనీలు, సంస్థలు దుర్వినియోగం చేస్తూ స్వదేశానికి చెందిన ఉద్యోగులతో పోలిస్తే తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను నియమించుకుం టున్నాయని యూఎస్ సిటిజన్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ప్రతినిధి మాథ్యూ ట్రజెస్సర్ తెలిపారు. కాగా హెచ్-1బీ వీసాలపై ప్రస్తుతం అమలులో ఉన్న వార్షిక పరిమితి (65,000)లో ఎలాంటి మార్పు ఉండదు. అమెరికా సంస్థల నుంచి అదనపు డిగ్రీలు పొందిన దరఖాస్తుదారులకు మరో 20,000 వీసాలు ఇస్తున్నారు.

# ఇజ్రాయిల్ చర్య చట్టవిరుద్ధం

ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ సెటిల్మెంట్లను విస్తరించేందుకు ఇజ్రాయిల్ పన్నుతున్న ఎత్తుగడలను 14 దేశాలు తీవ్రంగా ఖండించాయి. పాలస్తీనియన్లకు మద్దతును పునరుద్ఘాటించాయి. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో కొత్తగా 19 సెటిల్మెంట్లను చేర్చేందుకు ఇజ్రాయిల్ ఆమోదం తెలిపింది. ఈ చర్యను బ్రిటన్, కెనడా, డెన్మార్క్ సహా పలు దేశాలు తప్పుపట్టాయి. ఇజ్రాయిల్ చర్య చట్టవిరుద్ధమని, గాజా కాల్పుల విరమణకు, ఆ ప్రాంతంలో దీర్ఘకాలిక శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని మండిపడ్డాయి. ఇజ్రాయిల్ చర్యలు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని, గాజా ఒప్పందానికి తూట్లు పొడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'ఇజ్రాయిల్ భద్రతా క్యాబినెట్ నిర్ణయాన్ని బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, ఐస్‌లాండ్, ఐర్లాండ్, జపాన్, మాల్టా, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, బ్రిటన్ దేశాలు ఖండిస్తున్నాయి' అని ఆయా దేశాలు ఓ సంయుక్త ప్రకటన విడు దల చేశాయి. సెటిల్మెంట్ విధానాల విస్తరణ కోసం అవలంబించే ఏ ప్రణాళికనైనా తాము వ్యతిరేకిస్తామని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని, సెటిల్మెంట్ల విస్తరణకు పాల్పడవద్దని ఇజ్రాయిల్‌ను కోరారు. పాలస్తీనియన్ల స్వీయ నిర్ణయాధికార హక్కుకు మద్దతు ఇస్తామని అంటూ రెండు దేశాల పరిష్కారం ఆధారంగా సమగ్రమైన, న్యాయసమ్మతమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపనకు కట్టుబడి ఉంటామని తెలిపారు. కాగా 14 దేశాల సంయుక్త ప్రకటనపై ఇజ్రాయిల్ విమర్శలు కురిపించింది. ఇజ్రాయిల్‌లో నివసించేందుకు యూదులకు ఉన్న హక్కును విదేశాలు నియంత్రించలేవని తెలిపింది.

# అమెరికా బెదిరింపుల పర్వాన్ని ఆపాలి



వెనిజులాలో ఉద్రిక్తతలను తగ్గించాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్య దేశాలు కోరాయి. వెనిజులాలో నెలకొన్న పరిస్థితులపై భద్రతా మండలి మంగళవారం అత్యవసర సమావేశం జరిపింది. ఆ దేశంలో ఉద్రిక్తతలను మరింత రెచ్చగొట్టకుండా నివారించేందుకు సంయమనం పాటించాలని, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని గౌరవించాలని మెజారిటీ భద్రతా మండలి సభ్య దేశాలు కోరాయి. అమెరికా ఆకాంక్ష వెనిజులాతో ఆగదని ఐక్యరాజ్య సమితితో వెనిజులా శాశ్వత ప్రతినిధి శామ్యూల్ మోంకాడా అకోస్టా వ్యాఖ్యానించారు. ఈ ఆకాంక్ష ఖండాంతర స్థాయిదని అన్నారు. ఈ ఖండ భవిష్యత్ తమదేనని అమెరికా ప్రభుత్వం తన జాతీయ భద్రతా వ్యూహంలో పేర్కొందని అన్నారు. వెనిజులా అభ్యర్థన మేరకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఐక్యరాజ్య సమితి నిర్మాణంలో, నిబంధనావళి రూపకల్పనలో అవిభాజ్యమైన దేశంగా వున్న అమెరికా, ఈ రోజు పశ్చిమార్ధ అర్ధగోళంలో అన్ని దేశాల ప్రాథమిక హక్కులపై తనదైన ముద్ర వేయాలని భావిస్తోందని అన్నారు. తద్వారా అంతర్జాతీయ చట్టాలకు, శాంతి, భద్రతలకు ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. వెనిజులా చమురు ట్యాంకర్లను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడాన్ని, మొత్తంగా వెనిజులాపై నౌకాదళ ఆంక్షలు విధించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా రాయబారి వాసిలీ నెబెంజియా అన్నారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ చట్టాలకు సంబంధించిన అన్ని నిబంధనలను, ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నాయన్నారు. చైనా డిప్యూటీ శాశ్వత ప్రతినిధి సన్ లెయి మాట్లాడుతూ, వెనిజులాపై సాగిస్తున్న బెదిరింపుల పర్వాన్ని తక్షణమే ఆపాలని అమెరికాను డిమాండ్ చేశారు. అమెరికా చర్యలు, వైఖరి వల్లనే ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయన్నారు. ఏకపక్ష చర్యలను, బెదిరింపులను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అన్ని దేశాలు వారి సార్వభౌమాధికారాన్ని, జాతీయ సమగ్రతను పరిరక్షించుకోవడానికి మద్దతునిస్తుందని స్పష్టం చేశారు.



# కేసులు వెయ్యడం మాకూడా తెలుసు..

ప్రస్తుతం ఎక్కడ చూసినా శివాజీ వివాదానికి సంబంధించిన వార్తలే మార్మోగిపోతున్నాయి. 'దండోరా' ఈవెంట్‌లో ఆయన హీరోయిన్ల సామాన్లపై చేసిన వ్యాఖ్యలు ఎంత పెద్ద చర్చకు దారితీశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనసూయ, చిన్మయి, పాయల్, వంటి వారు శివాజీని తప్పుపడుతూ పలు సంచలన పోస్టులు చేస్తున్నారు. సోషల్ మీడియాలో మొత్తం శివాజీ పేరే కనిపిస్తోంది. ఇక ఆయన వల్ల టాలీవుడ్ ఇండస్ట్రీ రెండు వర్గాలుగా విడిపోయింది. కొందరు శివాజీ చెప్పింది నిజమని అంటుంటే.. మరికొందరు మాత్రం ఆయన కామెంట్స్‌ను తప్పుపడుతున్నారు. వ్యతిరేకంగా పలు పోస్టులు పెడుతున్నారు.

ఇక టాలీవుడ్ నటి కరాటే కళ్యాణి మాత్రం శివాజీకి సపోర్ట్‌గా నిలుస్తూ.. చిన్మయి, అనసూయ వంటి వారికి కౌంటర్లు వేస్తోంది. ఈక్రమంలోనే శివాజీ హీరోయిన్లకు క్షమాపణలు చెప్పినప్పటికీ ఈ వివాదానికి చెక్ పడటం లేదు. శివాజీ, అనసూయ, కరాటే కళ్యాణిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా, కరాటే కళ్యాణి సంచలన పోస్ట్ పెట్టింది. "బట్టలు సరిగ్గా వేసుకోమని చెప్పడం కూడా తప్పేనా? వ్యక్తిగత స్వేచ్ఛకు నేను వ్యతిరేకం కాదు. కానీ హీరోయిన్లు పబ్లిక్ ఫంక్షన్లకు వచ్చినప్పుడు కొంత హద్దు పాటించాల్సిన అవసరం ఉందని చెప్పింది. అనసూయను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆమెకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. రేపు వారు అసభ్యకరమైన దుస్తులు ధరించే అమ్మాయిలతో తిరిగితే ఇష్టమేనా?ఈ రోజుల్లో మంచిగా పద్ధతిగా ఉండమని చెప్తే లీగల్ నోటీసులు.. కనసూయ.. నీకే కాదు మాకు తెలుసమ్మా కేసులు వెయ్యడం.. కెలికావ్ ఇక పూర్తిగా రంగంలోకి దిగుతా" అని వార్నింగ్ ఇచ్చింది. దీన్ని బట్టి చూస్తుంటే అనసూయ కరాటే కళ్యాణి, శివాజీలపై కేసు పెట్టి నోటీసులు పంపినట్లు అర్థమవుతోంది.



# చర్చనీయాంశంగా మారిన కామెంట్స్!

బోల్డ్ పాత్రలతో ఫుల్ పాపులారిటీ సంపాదించుకున్న శోభిత ధూళిపాళ అక్కినేని నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇక వివాహం తర్వాత నుంచి శోభిత పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. త్వరలోనే మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ధూళిపాళ షాకింగ్ కామెంట్స్ చేసి నాగచైతన్యకు షాకిచ్చింది. తనకు నచ్చిన హీరో ప్రభాస్ అని చెప్పడం గమనార్హం. "ప్రభాస్ నా అభిమాన హీరో మాత్రమే కాదు.. నా మనసుకు ఎంతో దగ్గరైన నటుడు. ముఖ్యంగా 'ఛత్రపతి' సినిమా అంటే నాకు అపారమైన ఇష్టం. ఇప్పటికీ ఆ మూవీ చూస్తే అదే ఉత్సాహం, అదే ఎమోషన్ కలుగుతుంది. డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ కలిసినప్పుడు వచ్చే ఫీల్ మాటల్లో చెప్పలేనిది. ప్రభాస్ నటనలో సహజత్వం, గంభీరత, సింప్లిసిటీ అన్నీ సమానంగా కనిపిస్తాయి. యాక్షన్ సీన్స్‌లో పవర్‌ఫుల్‌గా కనిపిస్తూనే, భావోద్వేగ సన్నివేశాల్లో ఎంతో లోతుగా నటించగలగడం ఆయన ప్రత్యేకత. అందుకే ప్రభాస్ చేసిన చాలా సినిమాలు నాకు ఎంతో నచ్చుతాయి. 'బాహుబలి' వంటి సినిమాలతో ఆయన భారతదేశం గర్వపడే స్థాయికి ఎదగడం అభిమానిగా నాకు ఎంతో ఆనందంగా అనిపించింది. అంతటి స్టార్ అయినా కూడా వినయం, సరళతతో ఉండడం ప్రభాస్‌ను మరింత గొప్ప మనిషిగా నిలబెడుతుంది. ఆయన సినిమాల కోసం ఎంతకాలమైనా ఎదురుచూడగలిగే ఓ అభిమాని మనసు నాకు ఉంది. ప్రేరణ. నటన, ఓర్పు, అంకితభావం అన్నింటికీ ఆయన నిలువెత్తు ఉదాహరణ. కూడా ఆయన నుంచి మరెన్నో గొప్ప సినిమాలు రావాలని, ప్రేక్షకులను అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు భర్తను కాకుండా ప్రభాస్ అని చెప్పి షాకిచ్చిందని పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అది అక్కినేని హీరోలకు పెద్ద అవమానకరం అని అంటున్నారు. మరికొందరు ఎవరి వ్యక్తిగత ఇష్టాలు వారికి ఉంటాయని అందులో తప్పేముందని వాదిస్తున్నారు.

# ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు



హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబోలో వచ్చిన సినిమా 'వార్-2'. ఇందులో కియారా అద్వానీ,అశుతోష్ రాణా కీలక పాత్రలో కనిపించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వచ్చిన భారీ బడ్జెట్ చిత్రాన్ని యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది ఆగస్టు 14న విడుదలై భారీ డిజాస్టర్‌గా నిలిచింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా ఊహించని విధంగా.. విమర్శలు ఎదుర్కొంది. మొదటిరోజు నుంచే ఈ సినిమా కొందరు కావాలనే ట్రోలింగ్ చేశారు. పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడంతో నిర్మాతలకు భారీ నష్టాలు వచ్చాయి. ఇక తెలుగు రైట్స్‌ను రూ. 80 కోట్లకు నిర్మాత నాగవంశీ దక్కించుకున్నారు. ఈ సినిమా డిజాస్టర్‌గా మిలిగిపోవడంతో సుమారు రూ. 50 కోట్లు నష్టపోయాడటని వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఆయన నష్టాల రావడం వల్ల దేశం వదిలి పారిపోయారనే పుకార్లు కూడా వస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ ఈ విషయాలపై స్పందిస్తూ.. "వార్-2 సినిమా వల్ల నేను భారీగా నష్టపోయానని చాలామంది అంటున్నారు. కానీ ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. తెలుగు రైట్స్ రూ. 68కోట్లకు దక్కించుకున్నాను. మూవీ క్లోజింగ్ అయ్యేసరిగి రూ. 40 కోట్ల వరకు షేర్ వచ్చింది. అయితే యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నాకు రూ. 18 కోట్లు రిటర్న్ ఇచ్చింది. బాంబే కంపెనీ అయినప్పటికీ వారు నిజాయితీగానే తిరిగి డబ్బులు ఇచ్చేశారు. 'వార్-2' వల్ల నేను నష్టపోలేదు నా డబ్బు నాకు దక్కింది" అని చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# 'డ్రాగన్' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది



'సప్తసాగరాలు దాటి' సినిమాతో ఊహించని ఫాలోయింగ్ రాబట్టుకుని క్రేజీ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతుంది. ఒక్క ప్రాజెక్ట్‌తోనే తనకంటూ ప్రత్యేక ఫేమ్ రాబట్టుకున్న యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్. తెలుగు, తమిళ, కన్నడ మలయాల భాషల్లో వరుస చిత్రాలు చేస్తూ హిట్ తన ఖాతాలో వేసుకుంటుంది. ఇటీవల 'కాంతార: చాప్టర్1' మూవీతో వచ్చిన ఈ భామ సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' మూవీలో నటించనుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా, రుక్మిణి వసంత్ హీరో యష్ 'టాక్సిక్'లోనూ కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె పలు విషయాలు పంచుకుంది. ప్రస్తుతం నేను ఎన్టీఆర్ గారి ప్రతిష్టాత్మక చిత్రం 'డ్రాగన్' లో నటిస్తున్నాను. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా ఉండబోతోందని చెప్పాలి. ఎందుకంటే ఎన్టీఆర్ లాంటి పవర్‌ఫుల్ స్టార్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం నిజంగా గర్వంగా, ఆనందంగా అనిపిస్తుందని చెప్పింది. ఇందులో నా పాత్రకు మంచి ప్రాధాన్యత ఉండబోతుందని, ప్రేక్షకులు తప్పకుండా నన్ను కొత్త కోణంలో చూస్తారని ఆశిస్తున్నానని అంచనాలు పెంచింది. అలాగే తన తదుపరి ప్రాజెక్ట్‌ల గురించి చెప్తూ.. ఇతర సినిమాల గురించి వివరాలు వెల్లడించలేను. ముఖ్యంగా 'టాక్సిక్' మూవీకి సంబంధించిన అప్‌డేట్స్ గురించి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని నాకు తెలుసు. కానీ మేకర్స్ నిర్ణయం ప్రకారం, నేను ఏమీ చెప్పకూడదు.




# పెళ్లైన ఇన్ని రోజులకు

## ఆ ఫొటోలు షేర్ చేసిన సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'ఏమాయ చేశావే' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిన్నది.. ఇండస్ట్రీకి వచ్చిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ రేంజ్‌కి వెళ్లిపోయింది. ఇక అక్కినేని హీరో నాగచైతన్య తో ప్రేమలో పడి అతన్నే మ్యారేజ్ చేసుకున్న ఈ బ్యూటీ ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకొని విడిపోయారు. ఆ తర్వాత మయోసైటీస్ వ్యాధి బారిన పడి కొన్ని రోజులు సినిమాలకు దూరమైంది. ఆ తర్వాత శుభం మూవీతో నిర్మాతగా ఎంట్రీ ఇచ్చింది. ఇక ఆమె పర్సనల్ విషయానికి వస్తే.. రీసెంట్‌గా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో పెళ్లిపీటలెక్కింది. కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్‌లో యోగా ఆశ్రమంలో ఉన్న లింగ భైరవి ఆలయంలో వీరి పెళ్లి జరిగింది. ఈ విషయాన్ని ఈ చిన్నదే స్వయంగా తమ పెళ్లి ఫొటోలు షేర్ చేయడంతో అందరికీ ఈ విషయం తెలిసింది. ఇక మ్యారేజ్ తర్వాత మళ్లీ తమ ప్రొఫెషనల్ వర్క్‌లో బిజీ అయిపోయింది సమంత. సామ్ ఇప్పుడు 'మా ఇంటి బంగారం' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాకు సామ్‌నే నిర్మాతగా వ్యవహరిస్తోంది. దీనికి లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఇందులో బాలీవుడ్ ప్రముఖ నటుడు కాంతార విలన్ గుల్షన్ దేవయ్య ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తమ పర్సనల్ లైఫ్‌తో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన విషయాలను షేర్ చేసుకుంటుంది సమంత. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా సామ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది.

# సంగీత దర్శకుడిని మోసం చేయడం దారుణం

సోషల్ మీడియాలో ఫలానా ఆపద వచ్చిందని సెలబ్రిటీల సహాయం కోరేవాళ్ళు ఎందరో ఉంటారు. వాళ్ళు చెప్పుకున్న బాధ నిజమో కాదో కనుక్కుని తెలుసుకునేంత తీరిక అన్నిసార్లు ఉండదు. అందుకే సహాయం అందించడంలో తొందరపడితే అన్యాయంగా డబ్బు వృథా కావడం జరుగుతుంది. సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్ కు ఇది అనుభవమయ్యింది. ప్రసన్న సందేశ్ అనే వ్యక్తి తన తల్లి చనిపోతే అంత్యక్రియలకు డబ్బులు లేవని ఆర్థిక సాయం కోరుతూ ట్వీట్ పెట్టాడు. ఆవిడ మృతదేహం ఫోటో కూడా ఉండటంతో జివి ప్రకాష్ గుడ్డిగా నమ్మేసి 20 వేల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అసలు ట్విస్ట్ వేరే ఉంది.సదరు ఫోటో ఎక్కడిదా అంటూ అభిమానులు ఆరా తీస్తే అది రెండేళ్ల క్రితం చనిపోయిన ఒక పెద్దావిడదని ఏఆర్ సెర్చ్ లో దొరికేసింది. దీంతో అకారణంగా జివి ప్రకాష్ సొమ్ము దుర్మార్గుడి చేతికి చేరిందని ఫ్యాన్స్ కలత చెందుతున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో నిజమైన బాధితులకు సాయం అందకుండా పోతుంది.కరోనా సమయంలో సోనూ సూద్ ఇలాగే వేలాది మందికి సహాయం చేశారు. వాళ్ళలో ఒరిజినల్ డూప్లికేట్ రెండు రకాలూ ఉన్నారు. ఇప్పుడిది క్రమంగా ఒక వైరస్ లా మారిపోవడంతో ఎవరు పడితే వాళ్ళు స్టార్లను దర్శకులను జాలి కథలు చెప్పి మోసం చేయడం పరిపాటి అయ్యింది. ఇకపై ఏదైనా ఫైనాన్షియల్ హెల్ప్ చేసేముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇరవై వేలు జివి ప్రకాష్ కుమార్ కు పెద్ద మొత్తం కాకపోవచ్చు. కానీ అదే సొమ్ము కొందరి జీవితాలను నిలబెట్టొచ్చు. ఒకరి చదువుకు సాయపడవచ్చు. కానీ మోసగాడి అకౌంట్ లో పడ్డం వల్ల ఎంత దుర్వినియోగం అవుతోందో చెప్పనక్కర్లేదు.



# సీనియర్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



టాలీవుడ్ యాక్టర్ శివాజీ దండోర ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అందం చీరకట్టులో, ఒళ్లు కనిపించకుండా వేసుకునే బట్టల్లోనే ఉంటుంది. అలా కాకుండా అభ్యంతరకరంగా (సామాన్లు కనిపించేలా) బట్టలు వేసుకుంటే అందులో విలువేముంటుంది? అంటూ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం లేపిన విషయం తెలిసిందే. ఈ కామెంట్స్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో ఇప్పటికే శివాజీ క్షమాపణలు కూడా తెలియజేశాడు. అలాగే ప్రెస్ మీట్ కూడా పెట్టి తన స్పీచ్‌పై పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు శివాజీ. అయితే అతను చేసిన వ్యాఖ్యలకు కొంతమంది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే మరికొంతమంది మాత్రం అతను చెప్పిన పాయింట్ కరెక్ట్ కానీ వాడిన భాష కరెక్ట్ కాదు అని అతనికి సపోర్టుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ హీరోయిన్ ఇంద్రజ కూడా ఈ ఇష్యూ పై స్పందించింది. జబర్దస్త్ వర్ష నిర్వహిస్తున్న కిస్సిక్ టాక్ షోకు తాజాగా ఇంద్రజ గెస్టుగా వెళ్లారు. అక్కడ ఇదే విషయం గురించి ఆమెను వర్ష అడుగుగా ఆమె స్పందించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. 'నువ్వు ఒక డ్రెస్సు వేసుకుని పబ్లిక్‌లో వచ్చి లేదా సోషల్ మీడియాలో పెట్టినప్పుడు నీ డ్రెస్ కరెక్ట్ కానప్పుడు, అభ్యంతరకరంగా ఉన్నప్పుడు దాని గురించి కామెంట్స్ చేసే హక్కు, మాట్లాడే హక్కు వాళ్ళకి ఉంటుంది కదా. నేను చెప్పేది ఏంటంటే పబ్లిక్ డెకారమ్ అనేది ఒకటి ఉంటుంది. మనం ఇంట్లో వాళ్లతో, ఫ్రెండ్స్‌తో మాట్లాడినట్టు బయట పబ్లిక్‌లో మాట్లాడము.. మాట్లాడకూడదు. అక్కడ మనం ఒక డెకారమ్ మైంటైన్ చేయాలి. అలాగే కాస్ట్యూమ్స్ విషయంలో, వేసుకునే డ్రెస్సు విషయంలో కూడా ఒక కోడ్ ఉంటుంది. అలా కాకుండా ఇది నా ఇష్టం అనుకుంటే ఓకే కానీ నువ్వు ఎవరు అడగడానికి అని అనడానికి అక్కడ లేదు స్పేస్.. ఎందుకంటే పబ్లిక్‌లో వచ్చినప్పుడు కొంచెం డీసెంట్‌గా ఉండాలి. అలాగే శివాజీ గారు చెప్పిన పాయింట్ కరెక్ట్. కానీ వాడిన భాష చండాలం. మీరు ఇంట్లో మీకు కంఫర్టబుల్‌గా ఏమి వేసుకున్నా, ఎలా ఉన్నా ఎవ్వరూ అడగరు, తప్పుబట్టరు.

## పిల్లి రామరాజు యాదవ్ పై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలి

**బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్**



ఓయు(ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై దాడి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లాలో బీసీ నాయకత్వాన్ని ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని బీసీలు తలుచుకుంటే మీరు రోడ్ల పైన తిరగగలుగుతారా అని అన్నారు. బిజెపి జిల్లా కార్యాలయంలో జరుగుతున్నటువంటి గొడవను చిత్రీకరిస్తున్న మీడియా కెమెరాలను జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి గుంజుకుని అందులో ఉన్నటువంటి మెమరీ కార్డును డిలీట్ చేయడం ఒక రౌడీ లాగా ప్రవర్తించడమే అన్నారు. బిజెపి అధినాయకత్వం వెంటనే వర్షిత్ రెడ్డిని జిల్లా అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, వికాస్, విగ్నేష్,లక్ష్మణ్, సైదులు,శ్రవణ్, నరేష్,మహేష్, ఆకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ వ్యాపారాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల వాటా ఎంత.?

**అనుమతులు లేకుండా హొటల్లు, పాండ్ డబ్బాల నిర్వహణ**

**టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ లా కనుసైగల్లో ఫుట్ పాత్ కబ్జాలు**

**రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోరా.?**

సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ లో రహదారులు, ఫుట్ పాత్ లు ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా ట్రాఫిక్ పోలీసులు వాటిని చూసి చూడనట్టు వదిలివేయడంతో రహదారుల వెంబడి నడుచుకుంటూ వెళ్లే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోకుండా అధికారులు మౌనంగా ఉన్నారంటే దానికి అర్థం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బేగంపేట సర్కిల్ పరిధిలో పద్మారావు నగర్ పార్క్ ముందు ఉన్న భవనం ముందు రహదారులపై అక్రమంగా అనుమతులు లేకుండా వ్యాపార నిర్వహిస్తున్నారని హొటల్లో పాన్ డబ్బాలు చిరు వ్యాపారస్తులు రహదారుల ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారని వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకుండా అధికారులు ఉంటున్నారంటే అధికారులకు వాటా ఉందా.? అని ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనేక సంక్షేమ పథకాలను అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఆచరణలో అమలు చేయకుండా తమకు కావలసినది ఇస్తే ఏవీ కనపడనట్టు కల్లబొల్లి మాటలు చెప్తారని రహదారులు ప్రక్కన అక్రమంగా వెలిసిన దుకాణాలను తొలగించకపోవడంతో ప్రయాణికులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని రోడ్లపై ఇష్టం వచ్చినట్టు వాహనాలను నిలుపుతున్నారని రోడ్లపై సిగరెట్లు తాగుతూ విచ్చలవిడిగా గుట్కాలు తింటూ రోడ్లపైనే ఉమ్మి వేస్తున్నారని శుభ్రత ఎక్కడ పాటించడం లేదని ఇలాంటి అక్రమ వ్యాపారాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి రోడ్లను ఆక్రమించు



హొటల్లు పాన్ డబ్బాలకు టిఫిన్ సెంటర్లకు అద్దెకిచ్చుకుంటూ తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి పార్కింగ్ స్థలం లేకుండా నిర్మాణాలు చేపట్టేటప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు ఫుట్ పాత్ పై, రోడ్ల వెంబడి రహదారుల వెంబడి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బూరుగుపల్లిలో గ్రామాభివృద్ధికి తొలి అడుగు

**- చిన్నారుల సౌకర్యానికి ప్రత్యేక చర్యలు**

**- బూరుగుపల్లి సర్పంచ్ :/పెంచాల సౌమ్య - మహేష్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య - పెంచాల మహేష్ దంపతులు గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, స్థానికంగా ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని కీలక ఏర్పాట్లు చేశారు. శీతాకాలాన్ని పరిగణనలోకి తీసుకొని నేలపై కూర్చునే పిల్లలకు చల్లదనం ఇబ్బంది కలగకుండా మ్యాట్లు (చాపలు) ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీటి కోసం వాటర్ బబుల్స్ అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడింది.

## గ్రామాభివృద్ధిలో పశు సంరక్షణకు ప్రాధాన్యం

**- బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ : పెంచాల సౌమ్య - మహేష్**

**- వెటర్నరీ డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో గొర్రెల నట్టల మందు పంపిణీ**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో శుక్రవారం గొర్రెల సంరక్షణలో భాగంగా నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని బోయినిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య –పెంచాల మహేష్ దంపతులు పాల్గొని గొర్రెలకు నట్టల మందును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సౌమ్య మాట్లాడుతూ, "గ్రామంలో గొర్రెల పెంపకం రైతులకు ప్రధాన జీవనాధారం. గొర్రెల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే రైతుల ఆదాయం పెరుగుతుంది. అందుకే ప్రభుత్వం అందిస్తున్న పశుసంరక్షణ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు, మందుల పంపిణీ కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు."గొర్రెలకు నట్టల నివారణ మందులు సమయానికి అందితే రోగాలు తగ్గి ఉత్పత్తి పెరుగుతుంది. రైతులు పశువైద్యుల సూచనలు పాటిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, పలువురు వార్డు సభ్యులు,గొర్రెల పెంపకం దారులు,గ్రామ యువత,వెటర్నరీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జీఓతో జర్నలిస్టులకు నష్టం లేదు

**- టీయుడబ్ల్యుజె రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు**

**- దండి సంతోష్ కుమార్**



వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నూతన అక్రెడిటేషన్ జీఓతో వృత్తిపరమైన జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదని టీయుడబ్ల్యుజె రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.జర్నలిస్టుల సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో ఉర్దూ పత్రికల జర్నలిస్టులు, చిన్న పత్రికలపై జరిగిన వివక్షతను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలోనే నూతన జీఓలో మార్పులు చేశారని పేర్కొన్నారు.కొత్త జీఓపై కొందరు అవాస్తవ ప్రచారం చేస్తున్నారని, సంక్షేమ పథకాలు వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. దుష్ప్రచారాన్ని నమ్మవద్దని వర్కింగ్ జర్నలిస్టులకు దండి సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభం

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ**



ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్) ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎయిర్‌పోర్ట్ మైదానాన్ని సందర్శించి, విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోపాటు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ స్థలం యొక్క మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలను వారు ఈ సందర్భంగా అధికారులను కిషన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూమి సరిహద్దులు, అందుబాటులో ఉన్న విస్తీర్ణంపై అధికారులు మ్యాపింగ్‌ను మంత్రికి చూపించి, వివరాలను నివేదించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విమానాశ్రయం నిర్మాణం ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది' అని తెలిపారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాలన్నింటినీ దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం ఉంటుందని ఆశిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే, ఈ ప్రాంత ప్రజల రవాణా, వ్యాపార అవసరాలు తీరుతాయన్నారు కిషన్ రెడ్డి. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రక్రియలో మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ విమానాశ్రయం భవిష్యత్తులో ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎస్పీ అఖిల్ మహాజన్, విమానాశ్రయాల అథారిటీ ఆఫ్ ఇండియాకి చెందిన ఇంజినీర్లు, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ తీగల అడ్డంకితో నిలిచిపోయిన

## ఇందిరమ్మ ఇళ్ల పనులకు పరిష్కారం

**- లబ్ధిదారులకు భారం పడకుండా చర్యలు**

**- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు : వారాల నర్సింగం**

**- లబ్ధిదారుల హర్షం - కృతజ్ఞతలు**






బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో విద్యుత్ తీగలు అడ్డంకిగా ఉండటంతో నలుగురు లబ్ధిదారుల ఇళ్ల పనులు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వారాల నర్సింగం దృష్టికి తీసుకురాగానే ఆయన తక్షణమే చర్యలు చేపట్టారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి, విద్యుత్ వైర్ల వల్ల ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల వివరాలను అధికారికంగా తెలియజేశారు. బాధితులపై ఎలాంటి అదనపు ఖర్చులు వేయకుండా, లేబర్ ఖర్చు మాత్రమే భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని తన వంతుగా సహాయం అందించి నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభమయ్యేలా మార్గం సుగమం చేశారు. భవిష్యత్తులో కూడా విద్యుత్ తీగల కారణంగా ఇళ్ల నిర్మాణాల్లో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వారాల నర్సింగం ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ ప్రజలు ఆయన చొరవకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నాల గ్రామపంచాయతీకి అభివృద్ధి కోసం నిధులు కేటాయించారు.

**కొత్తగా ఏర్పడిన నూతన సర్పంచ్ గుడిసె ఘట్టయ్య ఆధ్వర్యంలో నిధుల వరద.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని కన్నాల గ్రామపంచాయతీకి సంబంధించి నాగారం బస్టాండు నుండి కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రహదారి విస్తరణ పనులకు 2. 50 రెండు కోట్ల 50 లక్షలు రూపాయల నిధులు అలాగే కన్నాల నుండి మల్లేపల్లి



వరకు నూతన రహదారి నిర్మాణానికి 1.80 ఒక్క కోటి 80 లక్షలు నిధులు మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కన్నాల గ్రామానికి రెండు కీలకమైన రోడ్లు మంజూరు చేసిన శ్రీధర్ బాబుకి జీవితాంతంరుణపడి ఉంటాను అని ధన్యవాదాలు తెలియజేశారు మండల అధ్యక్షులు ఐలీ ప్రసాద్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు కన్నాల గ్రామానికి ప్రత్యేక శ్రద్ధతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోయిల రాజయ్య మాజీ సర్పంచ్ బెల్లంకొండ పుల్లారెడ్డి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడుఐలీ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ చైర్మన్ సురేందర్ రెడ్డి వార్డు సభ్యులు వంగల కీర్తన పరుశవేన అని ల్ తోట శ్రావణ్ రామగిరి సంపత్ కిసాన్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముసుగుల రమేష్ రెడ్డి కావటి సందీప్ ఉడుత పర్వతాలు యాదవ్ చిదురాల సురేందర్ రెడ్డి బెల్లంకొండ ప్రభాకర్ రెడ్డి బెల్లంకొండ భూమారెడ్డి ముసుగుల జగ్గారెడ్డి కావట్ సతీష్ జంగిలి శ్రీనివాస్ పోయిల కిట్టు అయిలి శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు హర్షం వ్యక్తం చేశారు .

# సికింద్రాబాద్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాల జోరు

- నిబంధనల ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయలేని టౌన్ ప్లానింగ్ యంత్రాంగం
- ప్రజా ప్రతినిధుల పేరుతో అక్రమాలకు అండ - తార్నాకలో ఎవరి రాజ్యం.?
- కాగితాలకే నిబంధనలు - తార్నాక డివిజన్లో అధికారుల నిర్లక్ష్యం



తార్నాక (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగర పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ విస్తరిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో భారీ అక్రమ భవనాలు నిర్మించి, ఆపై వాటిని కమర్షియల్ అవసరాలకు వినియోగించడం సాధారణమైపోయింది. అపార్ట్మెంట్లు,హాస్టళ్లు, షాపులు, క్లినిక్‌లు,గోడౌన్లు వరుసగా వెలుస్తున్నా నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం మాత్రం చేతులు దులుపుకుంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ దందా..

నిబంధనల ప్రకారం నివాస ప్రాంతాల్లో పరిమిత స్థాయిలోనే వాణిజ్య కార్యకలాపాలకు అవకాశం ఉంది. అయితే తార్నాక డివిజన్‌లో ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయన్న ఆరోపణలు ఉన్నాయి. నివాస భవనాలుగా అనుమతి తీసుకుని, నిర్మాణం పూర్తయిన వెంటనే కమర్షియల్ వినియోగానికి మార్చడం సర్వసాధారణంగా మారింది. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ అవస్థలు,డ్రైనేజ్ బ్లాకేజీలు, శబ్ద కాలుష్యం పెరిగి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తార్నాక లో డిప్యూటీ మేయర్ ఇంటి పక్కన ఇంత భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే అధికారులు కూల్చివేతలు చేయకపోగా కనీసం సీజ్ కూడా చేయడం లేదంటే ఎంత భారీగా లంచాలు అందాయో అని స్థానికులు మండిపడుతున్నారు.

### నోటీసులు··· కానీ చర్యలు శూన్యం..

అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసిన దాఖలాలు ఉన్నప్పటికీ, వాటి తర్వాతి చర్యలు కనబడటం లేదన్నది ప్రధాన ఆరోపణ. నోటీసులు ఇచ్చిన భవనాలే యథావిధిగా కొనసాగుతుండటం అనేక సందేహాలకు తావిస్తోంది. దానితోపాటు సీజ్ చేసిన భవనాలలో యథావిధిగా నిర్మాణ పనులు జరగడం జరుగుతుందని సీతాఫలమండిలో ఒక భవనం సీజ్ చేసిన తరువాత బిల్డర్ దానిని అమ్మకానికి పెట్టారు అయితే వాస్తవానికి అది జి ప్లస్ టు అనుమతులు తీసుకొని 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేశారు. బిల్డర్ సీజ్ చేసిన బోర్డును తొలగించి నిర్మాణ పనులు పూర్తి చేసి రంగులు వేసి అమ్మకానికి పెట్టడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బిల్డర్ అరుస్తున్నాడు అంటూ తప్పించుకుంటున్నాడు మన చట్టం ప్రకారం బిల్డర్ పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలి మరి టౌన్ ప్లానింగ్ అధికారులు చేయడం లేదంటే బిల్డర్ దగ్గర భారీగా దండుకున్నారా అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. సీజ్ చేయాల్సిన, కూల్చివేయాల్సిన నిర్మాణాలపై చర్యలు లేకపోవడంతో “నోటీసులు కేవలం రూపకల్పనకేనా.?” అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### సెటిల్మెంట్ల కోసమే మారిందన్న విమర్శ..

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ విభాగంలో వ్యవహారమంతా కేవలం సెటిల్మెంట్ కోసమే జరుగుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
టౌన్ ప్లానింగ్ వ్యవస్థ మొత్తం సెటిల్మెంట్లకే మారిపోయిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకునే బదులు, లోపాయికారీ ఒప్పందాలతో వ్యవహారం ముగుస్తోందన్న విమర్శలు ఉన్నాయి. దీని వల్ల చట్టాన్ని పాటించే పౌరులు నష్టపోతుండగా, నిబంధనలు ఉల్లంఘించినవారికి లాభం చేకూరుతున్న పరిస్థితి నెలకొంది.

### ప్రజాప్రతినిధుల పేరుతో అక్రమాలకు అండ.?

అక్రమ నిర్మాణాల వెనుక ప్రజాప్రతినిధుల పేర్లు వినిపించడంతోనే అధికారులు వెనక్కి తగ్గుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. “పైనుంచి ఒత్తిళ్లు” అనే మాటలు వినిపించగానే కూల్చివేతలు ఆగిపోతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై, పాలనపై నమ్మకాన్ని దెబ్బతీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవినీతి అక్రమాలపై మంత్రులు, ఎమ్మెల్యేల కార్పొరేటర్ల జోక్యాన్ని పూర్తిగా తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

### సామాన్యుడిపై పడుతున్న భారం..

అక్రమ నిర్మాణాల వల్ల మౌళిక వసతులపై ఒత్తిడి పెరుగుతోంది. ట్రాఫిక్ సమస్యలు, నీటి కొరత, పార్కింగ్ లేక ఇబ్బందులు, ఇవన్నీ సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను దిగజారుస్తున్నాయి. పన్నులు చెల్లిస్తూ చట్టాన్ని గౌరవించే వారు శిక్ష అనుభవిస్తుండగా, అక్రమాలకు పాల్పడేవారు నిర్భయంగా ముందుకు సాగుతున్నారు.

### కఠిన చర్యలే పరిష్కారం..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల నియంత్రణకు తక్షణమే కఠిన చర్యలు అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నోటీసులకే పరిమితం కాకుండా, కూల్చివేతలు, సీజ్ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం పారదర్శకంగా పనిచేసి, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.
ఈ వ్యవహారంపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై స్పష్టమైన విధానంతో చర్యలు తీసుకుంటేనే తార్నాక డివిజన్‌కు న్యాయం జరుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నియామక పత్రాలు సృష్టి

- నిజాంబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న వైనం
- బాధితులు పోలీసులు ఆశ్రయించిన ఫలితం శూన్యం
- ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను నిలువున మోసం చేస్తున్న కేటుగాళ్లు



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఏకంగా అధికారుల సంతకాలతో ఫోర్జరీ నియామక పత్రాలు సృష్టించి ఓ మహిళా అక్రమాలకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇందులో హెడ్ కానిస్టేబుల్ సహకారంతో ఈ ఫోర్జరీ తతంగం నడిచిందని బాధితులు ఆరోపిస్తున్నారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కుబేర్ రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు విమర్శలు వెల్లే వెతుతున్నాయి. నిజామాబాద్ నగరంలోని రూరల్ పీఎస్, త్రీ టౌన్ పీఎస్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ లలో నకిలీ ఉద్యోగాల పేరుతో మోసం చేసిన స్వరూప,రైల్వే హెడ్ కానిస్టేబుల్ కుబేర్ రెడ్డి మోసం చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు.నిజామాబాద్ నిరుద్యోగులనుఉద్యోగాల పేరుతో ఓ కిలాడి లేడీ మోసం చేసింది. ఏకంగా కలెక్టర్, సివిల్ సప్లై కమిషనర్, ఆర్అండ్ బీ సీఈ సంతకాలు ఫోర్జరీ చేసి నియామక పత్రాలు సృష్టించింది. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ల నియామకం పేరుతో ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.4 నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసింది. నియామక పత్రాలు నకిలీవని తేలడంతో బాధితులు జిల్లా కేంద్రంలోని మూడో టౌన్ పోలీసులను ఆశ్రయించారు. నిజామాబాద్లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను ఓ కిలాడి లేడీ టోకరా వేసింది. ఏకంగా కలెక్టర్, సివిల్ సప్లై కమిషనర్, ఆర్అండ్ బీ సీఈ సంతకాలు ఫోర్జరీ చేసి నియామక పత్రాలు సృష్టించింది. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ల నియామకం పేరుతో ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.4 నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసిందిని బాధితులు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో స్వరూప మోసానికి నిరుద్యోగులు బలైనట్లు తెలిపారు. ఆమె వలలో చిక్కి మోసపోయిన నిరుద్యోగులు ఎంతమంది అన్నది ఖచ్చితంగా తెలువకపోయినా అత్యధిక సంఖ్యలో ఉంటారని టాక్ మోసపోయిన వారి నుంచి వినిపిస్తుంది.2లక్షలు ఒక్కరి దగ్గర 1లక్ష 60 వేల రూపాయలు ఇంకొకరి దగ్గర ఇంకా ఇతరుల దగ్గర 7,8లక్షల వరకు వసూలు చేసినట్టు పోలీస్ లు తెలిపారు. నిరుద్యోగులను నమ్మించేందుకు నిరుద్యోగులకు ఫోన్ చేసి కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామంటూ నమ్మించారని బాధితులు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. లక్షల్లో నిరుద్యోగుల నుంచి ఉద్యోగుల కల్పన పేరుతో వసూలు చేసిన నకిలీ ఉద్యోగాల సృష్టికర్త స్వరూప తను ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నట్లు చెప్పుకుని తమను నమ్మించినట్లు బాధితులు పేర్కొన్నారు. తమ వద్ద డబ్బులు తీసుకుని ఉద్యోగ నియామక పత్రాలు అందించారన్నారు. అవి నకిలీ వని తేలడంతో ఒక్కసారిగా షాక్ కు గురైన నిరుద్యోగులు లబోదిబోమంటూ బాధితులంతా న్యాయం కోసం పోలీస్ స్టేషన్లకు లైను కట్టారు.ఇందులో హెడ్ కానిస్టేబుల్ పాత్రా ఏంటి అందులో అతని వాటా ఎంతో తెలియాల్సి ఉంది. బాధితులంతా నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. నిజాంబాద్ జిల్లాలో ఉద్యోగాల పేరుతో అనేకమందిని ప్రభుత్వ ఉద్యోగులు సైతం మోసం చేస్తున్నారని పోలీస్ స్టేషన్ కు వెళ్లిన వారికి న్యాయం జరుగుతలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా ఇలా ఉద్యోగాల పేరుతో ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపల్ మోసం చేసిన సంఘటన పై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు బాధితులకు న్యాయం చేయకపోగా అక్రమాకులన వదిలేసారన్న ఆరోపణలు ఉన్నాయి. మరి ఇప్పటికైనా బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారని కోరుతున్నారు.

# మహిళా సర్పంచులు ఎక్కడ.. భర్తలు ఇక్కడ

- పేరుకే మహిళలు గెలిచారు, భర్తలదే పెత్తనం
- భీమారం మండల సర్పంచుల ఫోరం ఎన్నికలో మహిళా సర్పంచులు కనిపించని వైనం



జగిత్యాల(ప్రశ్న న్యూస్)మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నాం, మహిళలను ప్రజాప్రతినిధులు చేసి పాలనలో మార్పు తెస్తాం, మహిళలకు రిజర్వేషన్లలో ప్రాముఖ్యత ఇస్తాం ఇదంతా సభకు ముందే మాత్రమే, సభ వెనుక మాత్రం మహిళామణులు గెలిచిన తర్వాత, వాళ్ళ భర్తలదే హవా.. ఇలా ఉంది ప్రస్తుత సమాజంలో పరిస్థితి. మహిళలు గెలిచిన, వాళ్లను ఎక్కడ పట్టించుకోరు ఇంటికే పరిమితం చేసేసారు. జగిత్యాల జిల్లా భీమారం మండలం సర్పంచుల ఫోరంలో గెలిచిన మహిళలు ఎక్కడ కనిపించలేదు, వాళ్ళ భర్తలు మాత్రం కనిపించడం స్థానికులను విస్మయానికి గురిచేసింది, మరి ఇవన్నీ తెలిసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా దీనిని అడగకపోవడం చూస్తుంటే ఎమ్మెల్యేకు కూడా మహిళల పట్ల చులకన భావం ఇంకా పోలేదా అన్న విమర్శలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో సర్పంచులుగా మహిళలు గెలిచారని ఆయనకీ అవగాహన లేదా, ఎమ్మెల్యేగా ఆయనకే అవగాహన లేకుంటే ఎలా అంటూ నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన భీమారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కాంగ్రెసు పార్టీకి చెందిన గోవిందారం గ్రామ సర్పంచ్ పుల్లూరి ఉమా రాణి, ఉపాధ్యక్షులు గా లింగం పేట గ్రామ సర్పంచ్ వెల్మల సుప్రియ ను, ప్రధాన కార్యదర్శి గా రంగా పూర్ గ్రామ సర్పంచ్ మకిలి కావేరి లను ఎన్నుకున్నారు. సభ్యులు గా దేశాయి పేట సర్పంచ్ ఇట్టెడ్డి రాజారెడ్డి,పసునూరు గ్రామ సర్పంచ్ డి గణేష్, వెంకట్రావు పేట సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, ఒడ్డాడు గ్రామ సర్పంచ్ బి ప్రశాంత్, భీమారం గ్రామ సర్పంచ్ చెక్క పెల్లి స్వాతి లు సభ్యులు గా ఎన్నికయ్యారు. వాళ్లని అభినందించారు కానీ మహిళాలు ఎక్కడ అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించకపోవడం ఏమిటో ఆయనకే తెలియాలి. కనీసం తన నియోజకవర్గంలో మహిళా సర్పంచులు గెలిచారన్న సంగతి ఆయనకు తెలుసో, లేదో అని స్థానికులు విమర్శలు కురిపిస్తున్నారు.

# రైతు భరోసాకు కొత్త రూల్స్

- ఇకపై సాగు చేసేవారికే పెట్టుబడి సాయం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించేందుకు సిద్ధమవుతోంది. యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని సంక్రాంతి పండుగ కానుకగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. అయితే, ఈసారి పథకం అమలులో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. కేవలం పంటలు సాగు చేసే నిజమైన రైతులకే ప్రయోజనం చేకూరేలా పక్కా ప్రణాళికతో ముందుకెళుతోంది. గతంలో సాగు చేయని భూములకు కూడా నిధులు అందుతున్నాయన్న విమర్శల నేపథ్యంలో, ఈసారి ప్రభుత్వం టెక్నాలజీ సాయం తీసుకుంటోంది. ఉపగ్రహ చిత్రాల ద్వారా వ్యవసాయ భూములను క్షుణ్ణంగా పరిశీలించి, డిజిటల్ మ్యాపింగ్ ద్వారా ఏ పొలంలో పంట ఉందో, ఏది ఖాళీగా ఉందో గుర్తిస్తున్నారు. దీనివల్ల సాగులో లేని బంజరు భూములు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా నిలిచిపోనుంది. ఈ చర్యతో ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గడమే కాకుండా, అర్హులైన రైతులకే లబ్ధి చేకూరుతుంది. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ పథకానికి రూ. 18,000 కోట్లు కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో సుమారు 69 లక్షల మంది రైతులకు రూ. 9,000 కోట్లను కేవలం 9 రోజుల్లోనే జమ చేసింది. ఇప్పుడు యాసంగికి కూడా జనవరి రెండో వారం నాటికి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి, పండుగలోపు నిధులు పంపిణీ చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ కు ఊరట

- పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ



అమరావతి (ప్రశ్న న్యూస్) టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా పలు ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది. తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ-షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయదారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి ‘ఫ్యాన్ పేజీ’ అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

# వైద్య రంగంలో ‘పీపీపీ’ వద్దంటున్న వైసీపీ

- మంత్రి సత్యకుమార్ కు కేంద్రమంతి జేపీ నడ్డా కీలక లేఖ




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో వైద్య మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరించి, సేవల నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా శుక్రవారం రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఒక లేఖ రాశారు.
రాష్ట్రంలోని వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారంటూ ప్రతిపక్ష వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న తరుణంలో ఈ లేఖ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల వైసీపీ ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. పీపీపీ విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం సమర్థిస్తున్న విషయం తెలిసిందే.దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల రంగాల్లో పీపీపీ విధానం విజయవంతమైందని, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి, వారి నైపుణ్యాన్ని వినియోగించుకోవడానికి ఇది సరైన మార్గమని నడ్డా తన లేఖలో పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రుల ఆధునికీకరణ, కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు, డయాగ్నస్టిక్, డయాలసిస్ సేవలను విస్తరించడంలో పీపీపీ మోడల్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. పీపీపీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం భారీగా ఆర్థిక సహకారం అందిస్తోందని నడ్డా తెలిపారు. ‘వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్)’ పథకం కింద ప్రాజెక్ట్ వ్యయంలో 80 శాతం వరకు, తొలి ఐదేళ్ల నిర్వహణ ఖర్చులలో 50 శాతం వరకు నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయని స్పష్టం చేశారు. అలాగే, ప్రాజెక్టుల అధ్యయనానికి ‘ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ ఫండ్’ కింద రూ.5 కోట్ల వరకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాల సమర్థవంతమైన అమలు కోసం రాష్ట్ర ఆరోగ్య శాఖలో ఒక ప్రత్యేక పీపీపీ సెల్‌ను ఏర్పాటు చేయాలని నడ్డా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానాన్ని వ్యూహాత్మకంగా అమలు చేస్తే, వైద్య రంగంలో గణనీయమైన మార్పులు వస్తాయని, ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588